కోడి ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్/ఫోర్డ్ ఫౌండేషన్

# గ్రామీణ వెనుకబడిన ప్రాంతాలలో ఆర్థిక సేవలు అందిస్తున్న సభ్య యాజమాన్య సంస్థల తులనాత్మక అధ్యయనం

## స్వయం సహాయ సంఘాలు (ఎస్.హెచ్.జి.లు), పరస్పర సహాయ సహకార సంఘాలకు (మ్యాక్స్) సంబంధించిన అధ్యయనాంశం

## సమాఖ్యల ఏర్పాటు వెనుకబడిన ప్రాంతాలకు సేవలను అందుబాటులోకి తెస్తుందా?

రేవమిశ్ర

డిసెంబర్, 2007

కోడి ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్

సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ యూనివర్శిటీ

యాంటిగోనిష్, నోవా స్కోషియా

కెనడా

# స్వయం సహాయ సంఘాలకు (ఎస్.హెచ్.జి.లకు), పరస్పర సహాయ సహకార సంఘాలకు (మ్యాక్స్‌లకు) సంబంధించిన అధ్యయనాంశం
# సమాఖ్యల ఏర్పాటు వెనుకబడిన ప్రాంతాలకు సేవలను అందుబాటులోకి తెస్తుందా?

## సారాంశం


సామాజిక ఉద్యమాలనుంచి ఉద్భవించి, సభ్యుల యాజమాన్యంలో పనిచేసే సంస్థలకు, తమ ఆర్థిక సేవలను మారుమూల ప్రాంతాలకు విస్తరించగలిగే శక్తి సామర్థ్యాలు పుష్కలంగా వుంటాయి. సభ్యులే ఏర్పాటు చేసుకుని, సభ్యుల నిర్వహణలోసాగే ఈ సంస్థలు, తమసభ్యుల హక్కులకోసం తీవ్రంగా కృషిచేస్తుంటాయి. దళిత్ ('డప్పు' దళిత్ బహుజన్) ఉద్యమానికి చెందిన స్థానిక కార్మికసంఘ సభ్యులతో ఏర్పాటై, జిల్లా స్థాయికన్న దిగువనవుండే (సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్) ఒక స్వయం సహాయ సంఘాల సమాఖ్యపై జరిగే అధ్యయనమిది. అంకురం సంగమం పోరం (ఎ.ఎస్.పి) అనే ఈ సమాఖ్య కొన్ని ఎస్.హెచ్.జి.సమాఖ్యల సముదాయం. ఇది మూడంచలుగా పనిచేస్తుంది. ఆరువేల ఎస్.హెచ్.జి.సంఘాలు దీనికి పునాది.

భారతదేశంలోని స్వయం సహాయ సంఘాల ఉద్యమం, ప్రపంచంలోనే అత్యంత వేగంగా పురోగమిస్తున్న సూక్ష్మఆర్థిక కార్యక్రమాలలో ఒకటి. విస్తృత ఆర్థికస్థాయిలను సాధించడానికి ఎస్‌హెచ్‌జీలకు రెండు మార్గాలున్నాయి: అనుసంధానము (లింకేజీలు), లేదా సమాఖ్యలు...రెండూ ఒకరకమైన నెట్‌వర్కింగ్‌కు సంబంధించినవే. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలతో అనుసంధానాలు వ్రాతపూర్వకంగా ఎంతో పకడ్బందీగా వుంటాయి. ఈ అనుసంధానాలలో చాలావరకు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర సామాజికసంస్థల ప్రోత్సాహ ఫలితంగా ఏర్పడినవే. సమాఖ్యల ఏర్పాటు అనుసంధానాలకు ప్రత్యామ్నాయం. ఈ పద్ధతిలో ప్రతిఅంచా సభ్యులకు , సభ్యబృందాలకు చెందివుంటుంది.

సమాఖ్యగా ఏర్పడడంవల్ల యాజమాన్యము, నాయకత్వము ఎదిగే అవకాశం వున్నప్పటికీ; ఈ నమూనాలో పాలన, వ్యయం మొదలైన సవాళ్ళుఉన్నాయి. ఈ నమూనాలో హోల్‌సేల్ పెట్టుబడిదారుగా, పర్యవేక్షకుడిగా శిఖరసంస్థ పనిచేస్తుంది. మానవవనరుల నిర్వహణను, సామర్థ్య పెంపుదలను, క్రియాత్మక నిర్వహణను, అంతర్గత నియంత్రణలను కేంద్రీకృతంచేయటం; క్రమపద్ధతిలోపెట్టడం శిఖరసంస్థ లక్ష్యం. కాని, సంఘస్థాయిలో నిర్వహణపరంగా వెసులుబాటుకోసం; నిర్ణయాలు, పాలన కొంతవరకు వికేంద్రీకృతమై వుంటాయి. అయితే, ఆచరణలో, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో, పెద్దస్థాయిలో ఒక సంస్థను సమర్థవంతంగా నడపటానికి అవసరమయ్యే అంశాలతో సభ్యయాజమాన్యాన్ని, వికేంద్రీకరణను సమతూకంచేయటం కష్టం.

దీని బలమే దీని బలహీనత. సభ్యుల యాజమాన్యంలో, నిర్వహణలోసాగే ఈ వ్యవస్థలో; రిపోర్టింగ్, పర్యవేక్షణ, నిర్వహణ సామర్థ్యాలు నిలకడగావుండడం లేదు. ఇందువల్ల, సేవలలో నాణ్యత, సకాలంలో అందజేత

లోపిస్తాయి. రెండవ, మూడవ అంచెలకుచెందిన సంస్థలతో తమ సంబంధాలు అంతంతమాత్రంగానే వుంటున్నట్టు స్వయంగా ఎస్‌హెచ్‌జి సభ్యులే పేర్కొంటున్నారు. సభ్యుల స్వచ్ఛందపొదుపులు తగ్గిపోవటంకూడా ఈ విషయాన్ని నిర్ధారిస్తున్నది. సంఘాలలో నాయకత్వంద్వారా నైపుణ్యం పెరుగుతుందని , ఆత్మవిశ్వాసం వస్తుందని; సమాఖ్యల స్థాయిలో పనిచేసే సామర్థ్యం వస్తుందనడాన్నికూడా సభ్యులు విమర్శిస్తున్నారు. నిజానికి, దళితమహిళల సంఖ్యకు తగినట్టుగా, నాయకత్వస్థానాలలో వారికి ప్రాతినిధ్యం లేదు. అయినప్పటికీ ఈ సభ్యులు, మిగతావారితో సమానంగానే తమకూ నిబంధనలను విధించమని; చారిత్రకంగా వెనుకబడినసంఘంగాను,వ్యక్తులుగాను తమకు కీలకమైన అవకాశాలను కల్పించడానికి ముందుకువచ్చే సమాఖ్యలను కోరుతున్నారు.

సేవలు అందనివారిలో అధికసంఖ్యాకులను చేరగలిగే సత్తా, ఏ.ఎస్.పి.కి వున్నదనే విషయాన్ని ఈ అధ్యయనం నిరూపిస్తున్నది. మారుమూల ప్రాంతాలకు, వెనుకబడిన వర్గాలకు సేవలను విస్తరించడానికి మొదట్లో అయ్యేఖర్చులను, ఇబ్బందులను సమాఖ్యలు తట్టుకోగలుగుతాయి. అయితే, కొత్తగా ప్రవేశించినవారినుంచి ఇప్పుడు వాటికి పోటీ ఎదురవుతున్నందువల్ల; 'ముందు వ్యాపారం' అనే వీరినుంచి ఎదురయ్యే సవాళ్ళను విజయవంతంగా ఎదుర్కోగలిగేరీతిలో వాటి విధానాలు, పాలనతీరు వుంటేనే; సభ్య–యజమానులకు స్పష్టంగా లాభాలు చూపగలిగితేనే అవి వృద్ధిచెందగలుగుతాయి.

అవసరమైన దోహదాలను (ఇన్‌పుట్స్), సేవలను తగినంతగా అందించకపోతే; అట్టడుగు అంచె సభ్యులు, మండల సమాఖ్య, పరస్పర సహాయ సహకార సంఘం, ఎస్‌హెచ్‌జిల సభ్యుల నమ్మకం పొందడానికి కేవలంసభ్య– యాజమాన్యం మాత్రమే సరిపోదని ఈ అధ్యయనం తెలియచేస్తున్నది.

## సందర్భము మరియు అధ్యయన ఎంపిక

### ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఆర్థిక ముఖచిత్రంలో ఎస్‌హెచ్‌జి సమాఖ్యల దృశ్యం :

ఇండియాలో సహకార సంఘాలకు సంబంధించి జాతీయ స్థాయిలో కాకుండా, ప్రాథమికంగా రాష్ట్రాల స్థాయిలోనే శాసనాలు రూపొందాయి. వందసంవత్సరాలకుపైబడిన తమచరిత్రలో పాలన, నిర్వహణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలనుంచి అనేక నియంత్రణలను అవి చవిచూశాయి. రాష్ట్ర ప్రభుత్వాలపై సహకార సంఘాలు ఆధారపడి వుండడం రాష్ట్ర సహకార చట్టాలలో మార్పులకు, సమాంతర చట్టాల ఏర్పాటుకు దారితీసింది. ఈ చట్టాలు, సహకార సంఘాలలో ప్రభుత్వ వాటాధనాన్ని నిషేధించాయి; సంఘ నిర్వహణాధికారాన్ని పాలకవర్గానికి, విధివిధానాల నిర్ణయాధికారాన్ని సర్వసభ్యసంఘానికి దఖలుపరచడం జరిగింది. రిజిస్ట్రారు కొన్ని పరిమిత నియంత్రణాధికారాలనుమాత్రం (సంఘ నమోదు (రిజిస్ట్రేషన్), ఉపవిధుల నమోదు మొదలైనవి) కలిగివుంటారు. ఇండియాలో ఇటువంటి చట్టాలకు మొదటి ఉదాహరణ ' ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయ సహకార సంఘాల చట్టం (ఏపిమ్యాక్స్)–1995' .

ఈ కారణంగానేకాకుండా,అనేక ఇతర కారణాలవల్లకూడా, ఇండియా సూక్ష్మరుణ చిత్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకమైన స్థానం కలిగివుంది. దేశంలోని 2.2 మిలియన్ ఎస్.హెచ్.జి.లలో 25% ఎస్.హెచ్.జి.లు (ఇప్పుడు

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి గ్రామంలో ఎస్.హెచ్.జి.లు ఉన్నాయి), దేశంలో విజయవంతమైన సూక్ష్మ ఆర్థిక సంస్థలలో అధికశాతం ఆంధ్రప్రదేశ్‌లోనే వున్నాయి. అందుకే, ఆంధ్రప్రదేశ్ సూక్ష్మఆర్థికసేవలకు సంబంధించి, సంస్థాపరమైన, ఉత్పాదనల(ప్రొడక్ట్స్)పరమైన ఎన్నోనూతన ప్రక్రియల కేంద్రబిందువుగా చాలాకాలంగా గుర్తించబడుతున్నది. ఎస్.హెచ్.జి. నమూనా విస్తరణకు గణనీయంగా కృషి జరిగింది.గతంలో ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యుఎన్‌డిపి), దక్షిణాసియా పేదరిక నిర్మూలన కార్యక్రమం (ఎస్.ఎ.పి.ఎ.పి), కేర్ సంస్థ కార్యక్రమాలు ఇందుకు తోడ్పాటుఅందిస్తే; ప్రస్తుతం ప్రపంచ బ్యాంకు అందించే 260 మిలియన్ అమెరికన్‌డాలర్ల ఆర్థికసహాయంతో రాష్ట్రప్రభుత్వపు ఇందిరా క్రాంతి పథం (ఐ.కె.పి) కార్యక్రమం ఇందుకు ముమ్మరంగా తోడ్పాటు అందిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని చిట్టచివరి గ్రామం వరకు, ప్రతి నిరుపేదకు ఎస్‌హెచ్‌జిలు, ఎస్‌హెచ్‌జి సమాఖ్యలద్వారా సేవలు అందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో 45,000కుపైగా ఎస్‌హెచ్‌జిలు పాలుపంచుకుంటున్నాయి. ఆరు జిల్లాలలో, 14,200 మారుమూల ఆవాసాలలో 500,000 పేదసభ్యులకు ఐకెపి సేవలు అందుబాటులోకి వచ్చాయి. 47,150 ఎస్.హెచ్.జి.లను ఐకెపి బలోపేతంచేయగలిగింది; కాని చాలాసందర్భాలలో, పరిమితవిజయాన్నే సాధించగలిగింది (ఇడిఎ అండ్ ఏపిమాస్,2006 చూడండి).

సమాఖ్యఅంటే, స్వయం సహాయ సంఘాలు లేదా వ్యవస్థీకృతంకాని సమూహాలవంటి ప్రాథమిక లేక మొదటిఅంచె సంస్థల సముదాయం (నెట్‌వర్క్) . తమ ఆర్థికస్థాయిని పెంచుకొనడానికి లేదా ఒకేరకమైన ఆసక్తిగల బృందంగా మరింత బలోపేతంకావడానికి, ప్రాథమిక సంస్థలు సమాఖ్యలుగా ఏర్పడతాయి (నాయర్, 2005). చాలాసందర్భాలలో, ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగానో లేక స్వచ్ఛంద సంస్థల ప్రోత్సాహంతోనో ఎస్.హెచ్.జి.లు ఏర్పాటవుతాయి. సాధారణంగా, 10–25 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలను కలిపి క్లస్టర్లుగా, ఆ గ్రామాలలోని ఎస్.హెచ్.జి.లను కలిపి సమాఖ్యలుగా ఏర్పాటుచేస్తారు. ఈ క్లస్టర్‌సమాఖ్యలను కూడా మ్యాక్స్ చట్టం–1995 కింద నమోదు చేయవచ్చు.అయితే, ఏపి మ్యాక్స్ చట్టం–1995 ఎస్‌హెచ్‌జిల సభ్యత్వాన్ని అనుమతించదు కాబట్టి, ఎస్.హెచ్.జి.లోని సభ్యులు మ్యాక్స్‌లో లేదా సమాఖ్యలో వ్యక్తిగతంగా సభ్యత్వం పొందవలసి వుంటుంది.

సమాఖ్యల ఆవిర్భావంఅనేది ప్రాథమికంగా, ఎన్‌జిఓ(స్వచ్ఛంద సంస్థ)ల వంటి బాహ్యసంస్థలు, తాము రంగంనుంచి క్రమంగా వైదొలిగే వ్యూహంలో భాగంగా జరిగిన ఏర్పాటు. ఎస్.హెచ్.జి.లు ఇకపై దోహదాలకోసం తమపై ఆధారపడకుండానే, ఆర్థిక సాంకేతిక సేవలను ఎప్పటికీ పొందడానికి వీలుగా సమాఖ్యలను అవి ఏర్పాటు చేశాయి.సభ్యులకు అప్పులుయిచ్చే విషయంలో మామూలు పరపతి సంఘాలకు, ఎస్.హెచ్.జి. సమాఖ్యలకు ఎంతో తేడావుంది. సమాఖ్యలు, కేవలం సభ్యుల డిపాజిట్లపైనే ఆధారపడకుండా , వ్యాపారపరమైన బాహ్యలావాదేవీల ఆధారంగా, సభ్యులకు భారీగా అప్పులు ఇవ్వగలుగుతాయి. సభ్యుల డిపాజిట్లు, మొదటి అంచెఅయిన ఎస్‌హెచ్‌జిలవద్దనే వుంటాయి లేదా,ఎస్‌హెచ్‌జిలే నేరుగా బ్యాంకులో డిపాజిట్ చేస్తాయి. ఈ విధంగా, డిపాజిట్లపరంగా సమాఖ్యలో ఎలాంటి భాగస్వామ్యంలేనందువల్ల, మొదటిఅంచె ఖాతాదారులకు సమాఖ్యతో లావాదేవీలుకూడా; బ్యాంకులు, ఇతర ఆర్థికసంస్థలు, సూక్ష్మరుణ సంస్థలవంటి వివిధ ఆర్థిక

అనుబంధాలవంటివే అవుతాయి. ఒక సమాఖ్యలోని ఎస్‌హెచ్‌జిలు ఒకేసమయంలో వివిధ ఆర్థిక వనరులనుంచి అప్పు పొందవచ్చు, ఆఖరుకు ఒక సమాఖ్యతోనే పరిమితంకాకుండా అనేక సమాఖ్యలలో సభ్యత్వం పొందవచ్చు కూడా.

ఇతరవాటితో పోల్చిచూసినపుడు, ఆంధ్రప్రదేశ్‌లో మ్యాక్స్‌పరిశ్రమ ఎంతోపెద్దది, బాగా పరిణతి చెందిందికూడా. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాలు, దూర దూరంగా, విడివిడిగావుండే ప్రాంతాలు సభ్యయాజమాన్యం కలిగిన సంస్థలకు ఇప్పటికీ సవాలుగానే ఉన్నాయి. వివిధ రకాల ఆర్థిక సేవలు అందించేవారు వున్నప్పటికీ, ఈ ప్రాంతాలలో తగినంత సాంకేతికసహాయం, పర్యవేక్షణ, మార్గదర్శకత్వం ఇంకా అందవలసివుంది.

**ఆర్థిక సేవల చిత్రపటంలో వెనుకబాటుతనం:**

అధ్యయనాంశాన్ని ఎంపికచేయటానికి అవి సభ్య యాజమాన్య సంస్థలు కావాలి, వెనుకబడిన ప్రాంతాలలో చెప్పుకోదగిన స్థాయిలో సేవలు అందిస్తున్నవై వుండాలి, వెనుకబడిన ప్రాంతాలలో కనీస స్థాయిలోనైనా పనిచేస్తూ ఉండాలి. సేవలు ఏమేరకు అందుబాటులోవున్నాయో అంచనావేయడానికి ఎంపిక చేసే ప్రాంతమనేది రెండవఅంచె సంస్థలను లేదా, రాజకీయ సరిహద్దులను లేదా, నియంత్రిత ప్రాంతాలనుబట్టి ఒక జిల్లాగాని, జిల్లాలోని ఉప ప్రాంతం(సబ్ రీజియన్) కాని, సభ్య యాజమాన్య సంస్థల సముదాయం (క్లస్టర్) కాని కావచ్చు. సభ్య యాజమాన్య సంస్థ పరిమాణాన్నిబట్టి ఇది 10 సంఘాలనుంచి గ్రామస్థాయి సమాఖ్య లేక శిఖరస్థాయి సహకార సంఘం కావచ్చు. అధ్యయనానికి సంబంధించిన నిర్వచనాలు, అధ్యయనపద్ధతిగురించి అనుబంధం 'బి' చూడండి. ఈ లక్షణాలు కలిగి, వెనుకబడిన ప్రాంతంలో పనిచేస్తున్న సంస్థను గుర్తించడమే ఒక సవాలు. వెనుకబడిన ప్రాంతం అనేది , దాని మార్గాన్నిబట్టి కావచ్చు (చారిత్రకంగా); భౌగోళికంగా విడిగావున్న ప్రాంతం కావచ్చు;పర్యావణపరంగా ఎంతో వైవిధ్యమైన పర్వత ప్రాంతం కావచ్చు; లేదా తక్కువ వనరులు గల ప్రాంతం అంటే నీటి ఎద్దడి ప్రాంతం కావచ్చు; సామాజిక,రాజకీయ పరమైన సంబంధాలకు దూరమైన ప్రాంతంకావచ్చు; లేక కల్లోలిత ప్రాంతం కావచ్చు. ఆంధ్రప్రదేశ్‌వంటి రాష్ట్రంలో నవ్యరీతులు, పరిపక్వతాప్రమాణాలుగల సభ్య యాజమాన్య సంస్థలను పరిశీలించడానికి మంచిఅవకాశం ఉన్నప్పటికీ; వెనుకబడిన ప్రాంతాలలోని సంస్థల అధ్యయనానికి తగిన అవకాశం ఉన్నట్టు, ముందుగా , అనిపించదు. ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు ఇప్పటికీ తగినంతగా ఆర్థికసేవలు అందడంలేదు. రాష్ట్రంలోని ఉత్తరభాగం; గిరిజన జనాభా ఎక్కువగావుండడంతోపాటు కల్లోలితమైన (నక్సల్) తీరప్రాంతం; నీటిపారుదల వసతులు సరిగా లేక , చరిత్రలో నీటి ఎద్దడిప్రాంతాలుగా నిలిచిపోయిన మహబూబ్‌నగర్ జిల్లావంటి వెనుకబడిన జిల్లాలు ఈ కోవకు చెందినవి. రాష్ట్రంలో, ఇబ్బడిముబ్బడిగా ఆర్థిక సేవా సంస్థలు పోటీలుపడి సేవలు అందిస్తున్న ఇతర కొన్నిప్రాంతాలతో పోల్చిచూసినపుడు, ఈ ప్రాంతాలలో తేడా స్పష్టంగా కనిపిస్తుంది. కుప్పలుతెప్పలుగా సేవలు వెల్లువెత్తుతున్నాయనుకునే ప్రాంతంలోకూడా, అసలు సేవలపొడసోకని దీవుల్లా కొన్ని వెనుకబడిన ప్రాంతాలు వుండనే వుంటాయనడానికి యిది నిదర్శనం. ఈ ప్రాంతాలను కూడా కలుపుకునే విధంగా ఆర్థిక సేవల పరిధిని పెంచాలి. ఈ పెంపు నామమాత్రంగా కాక, ఆ ప్రాంతాలకు చక్కగా సరిపోయే సేవలను, ఉత్పాదనలను సుస్థిరంగా అందించే విధంగా వుండాలి.

ఆ ప్రాంతానికి చెందిన, 'ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సొసైటీ (ఏపిమాస్)' అనే ప్రమాణ నిర్ధారణ సంస్థ తోను, 'అంకురం సంగమం పోరం (ఎఎస్‌పి)' సిబ్బందితోను జరిపిన విస్తృత సంప్రతింపులద్వారా ఈ అధ్యయనాంశాన్ని మేము గుర్తించాము. ఆంధ్రప్రదేశ్‌లోని, తెలంగాణా ప్రాంతానికి(చాలా వెనుకబడినప్రాంతాలలో ఒకటి)చెందిన, మహబూబ్‌నగర్ జిల్లాను రాష్ట్రంలో పేదరికం అత్యధికంగా వున్న, మిక్కిలి గ్రామీణ ప్రాంతం కలిగిన జిల్లాగా (జిల్లా జనాభాలో89% ప్రజలు గ్రామాలలో నివసించేవారే) గుర్తించడం జరిగింది.

మహబూబ్‌నగర్ జిల్లాలో వ్యవసాయమే ప్రధాన ఆర్థిక వనరు. కాని కొంతకాలంక్రితం వరకూ రాష్ట్రంలో ఎడతెగని కరువువల్ల , ప్రజలు ఎంతగానో అప్పులపాలుకావడానికి, రైతు ఆత్మహత్యలకు పేరుపొందిన జిల్లాల్లో ఇది ఒకటి(సాయినాథ్ 2006). ఈ ప్రాంతంలో వలస పోవడం కూడా ఎక్కువే. 3.5 మిలియన్ల జిల్లా జనాభాలో 600,000 నుంచి 700,000 మందివరకు దేశంలోని ఇతర ప్రాంతాలకు పనికోసం వలస వెడుతుంటారని అంచనా (పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం, 2007).అధ్యయనానికి మేము ఎంచుకున్న సంస్థ ఈ జిల్లా పశ్చిమ సరిహద్దుకు దగ్గరలో (కర్ణాటక రాష్ట్రంతో), పూర్తిగా వెనుకబడిన ప్రాంతంలో పనిచేస్తుంది. అన్నివైపులా భూమే ఎల్లలుగా కలిగి, మెరక ప్రదేశంలో పని చేస్తోంది. క్లస్టరు స్థాయిలో 108 సమాఖ్యలు, ఇవన్నీ సంఘటితమై ఏర్పడిన రాష్ట్రస్థాయి మ్యాక్స్ వ్యవస్థే ఏఎస్‌పి.ఒక కార్మిక సంఘం,ఒక దళిత ఉద్యమం, ఒక స్వచ్ఛంద సంస్థ మూడూ కలగలిసిన ఎంతో పెద్ద సంస్థ ఇది. ఈ తరహా వ్యవస్థలలో బహుశా ఇదే అతి పెద్దది కావచ్చు.

సమాజంలో అంటరానివారుగా లేక అట్టడుగువారుగా వ్యవహరించబడే వారిని; షెడ్యూల్డు కులాలకు చెందినవారిని దళితులంటారు; సామాజిక, ఆర్థిక, ధోరణుల కారణంగా దోపిడీకి గురైన వ్యక్తులు లేదా వర్గం అనే అర్థంలోకూడా ఇటీవలికాలంలో దళిత్ పదాన్ని వాడుతున్నారు. భారత రాజ్యాంగం (కానిస్టిట్యూటషన్) ✓దేశంలోని కొన్ని కులాలను, జాతులను, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు (ఎస్‌సి, ఎస్‌టి)గా గుర్తిస్తుంది. వీరు సుదీర్ఘకాలంగా ఆర్థిక, సామాజిక అవకాశాలు దక్కనివారిగా పరిగణింపబడుతున్నారు. దళితులనే గుర్తింపు మొత్తం దేశమంతటికీ వర్తిస్తున్నది. సాంప్రదాయికంగా పాటిస్తున్న కులాలు,లేదా కొన్ని ప్రాంతాలకే పరిమితమైన కులాలు అనే పరిమితులతో ఎంతమాత్రం నిమిత్తం లేకుండా అంటరానివారంతా తమను దళితులుగా చెప్పుకుంటున్నారు (రామ్, 1995) . భారత సామాజిక చరిత్రలో ఈమధ్యనే వాడుకలోకివచ్చిన ఈ దళిత పద ప్రయోగం దళిత క్రిస్టియన్లు వంటి ఇతర మతవర్గాలనుకూడా తనలో ఇముడ్చుకుంటున్నది.

జిల్లాకు దిగువస్థాయిలో తన సభ్యులకు అప్పులు, జీవనోపాధులు, నిర్వహణా నైపుణ్యాలకై కృషిచేసే ముఖ్య మధ్యంతర (ఇంటర్‌మీడియరీ) సంస్థ మండల మ్యాక్సు. ఆంధ్రప్రదేశ్‌లో మండలం అనేది సుమారు 20 గ్రామాలు గల పరిపాలనాపరమైన ఉపశాఖ. మండల మ్యాక్సు ప్రభుత్వ యంత్రాంగంతో, ఆర్థిక సంస్థలతో, ఇతర స్థానిక సంస్థలతో సంధానం (లింకేజీ) చేకూరుస్తుంది. రాష్ట్ర మ్యాక్స్ ఆర్థిక సేవలు చేకూర్చటంలో ఒక హోల్‌సేలర్‌గా వ్యవహరిస్తుంది. తన సభ్య మండల మ్యాక్సులకు సాంకేతికపరమైన, పరిపాలనాపరమైన తోడ్పాటును అందిస్తుంది.

పటము1 : మహబూబ్‌నగర్, ఆంధ్రప్రదేశ్

ఊట్కూరులోని ఎ.ఎస్.పి మండల సమాఖ్య (మ్యాక్సు) పైన, దాని ఎస్.హెచ్.జి.లపైన రెండు వారాల పాటు క్షేత్ర అధ్యయనం చేయటం జరిగింది. ఫ్రీనర్ ప్రతిపాదించిన 6 అంశాలు (1998) :డెప్త్ (సంస్థ నిర్వహణ స్థాయి), లెంగ్త్ (సంస్థ నాణ్యత), బ్రెత్ (సభ్యుల నాణ్యత), కాస్ట్ (వడ్డీ), వర్త్ (సత్తా), స్కోప్ (పరిధి) ఆధారంగా సేవల అందుబాటును (ఔట్‌రీచ్) లెక్కించడం జరిగింది. జిల్లా రెండవఅంచ సమాఖ్య స్థాయిలో, స్వయంగా వెల్లడించిన సమాచారం ఆధారంగా, అధ్యయనకర్త (రీసర్చర్) వేసిన మదింపు(అసెస్‌మెంట్)నుబట్టి ఆర్థికపరమైన సేవల స్థాయిని, సేవల అందుబాటు సమాచారాన్ని గణించడం జరిగింది. సత్తా/ప్రత్యామ్నాయ ఆర్థిక సేవల ఆవశ్యకత, యాజమాన్యం అంశాలపై మరింత లోతుగా దృష్టిని సారించడంకోసం బృంద చర్చలు, మ్యాపింగు ప్రక్రియలను జరపాలని పదకొండు మారుమూల ఎస్‌హెచ్‌జిలను ఎంపిక చేయడం జరిగింది. మ్యాక్స్ సిబ్బందితో,నియంత్రణాధికారులతో, రెండవ అంచ సహకార వ్యవస్థలోని వారితో ముఖ్య సమాచార సేకరణకు సంబంధించిన కీలక చర్చలు (ఇంటర్‌వ్యూలు) నిర్వహించబడినాయి.

**సభ్య-యాజమాన్య సంస్థ:వెనుకబడిన ప్రాంతాలకు సేవల అందజేత**

సభ్య యాజమాన్య సంస్థలలోని రకాలు, వెనుకబడిన ప్రాంతాలకు సేవల అందజేతలో వాటి సామర్థ్యం, పాలనలోను, సంఘటిత వ్యవస్థగా ఏర్పడడంవంటి అంశాలలోను నవ్యరీతులను అనుసరించడం సేవల అందజేతపై ఎలాంటి ప్రభావం చూపిందన్న కొన్ని ప్రశ్నలకు సమాధానాలను కనుగొనడమే ఈ అధ్యయనం ఉద్దేశం.

### సేవల అందుబాటు నాణ్యత, స్థాయి

మార్చి 2006 నాటికి ఎఎస్‌పి అప్పు మొత్తం 2 మిలియన్ల అమెరికన్ డాలర్లను దాటింది (ఒక సంవత్సరంలో 50% మించి పెరుగుదల), సభ్యత్వం 150,000లను దాటింది. అయితే, సేవల నాణ్యత దెబ్బతిన్నది. సిబ్బంది చెప్పిన సమాచారాన్నిబట్టి వేగమైన వృద్ధివల్ల, సేవల నాణ్యత దెబ్బతిన్న తీరు ఇలావుంది. ఒకరోజుకు మించిన నష్టభయంగల అప్పు 4.84% నుంచి 10.24%కు పెరిగింది; 60 రోజులకు మించిన నష్టభయంగల అప్పు కిందటి సంవత్సరంనాటి 3.93% నుంచి ఈ ఏడాది 4,48%కు పెరిగింది.

| ఋణాలు నాణ్యతాసూచికలు | మార్చి 2003 | మార్చి 2004 | మార్చి 2005 | మార్చి 2006 | స్థితి |
|---|---|---|---|---|---|
| సభ్యులు | 58320 | 64080 | 65520 | -- | పెరుగుతున్నది |
| వసూలుకావలసిన అప్పు (డాలర్లలో) | 206,624 | 492,578 | 812,062 | 2,003,811 | |
| వసూలుకావలసిన అప్పుల సంఖ్య | 113 | 100 | 213 | 261 | పెరుగుతున్నది |
| నష్టభయంగల అప్పు 1రోజుకుమించి | 37.74% | 14.57% | 4.84% | 10.24% | నిలకడగాలేదు/ |
| నష్టభయంగలఅప్పు 30రోజులకుమించి | 29.15% | 7.01% | 4.30% | 9.15% | ” |
| నష్టభయంగలఅప్పు 60రోజులకుమించి | 19.35% | 7.01% | 3.93% | 4.48% | ” |

### ఎఎస్‌పి వ్యాపార ప్రణాళిక (2006) :

ఖర్చులు బాగా ఎక్కువగావుండడమే ఎఎస్‌పి సుస్థిరత్వానికి ముఖ్యమైన సవాలు అనిపిస్తుంది. ప్రతి మండల స్థాయి మ్యాక్సుకి ఒక కార్యాలయము, 3–4 సిబ్బంది ఉన్నారు. దీనితోబాటు జిల్లా స్థాయిలో 30మంది సిబ్బంది చొప్పున 12 జిల్లాల్లో ఉన్నారు. శిఖరస్థాయిలో తోడ్పాటుఅందించే ఆర్థిక సేవల బృందం, సహాయక సేవల బృందంతో కలిసి మొత్తానికి సుమారు 500 మంది సిబ్బంది ఉన్నారు. సంస్థ నిర్వహణకు, సిబ్బంది జీతనాతాలకు అయ్యే ఖర్చును చాలావరకు శిఖర మ్యాక్సు భరిస్తున్నది. శిఖర సంస్థ, ఒక వ్యాపార ప్రణాళిక ద్వారా సభ్యమ్యాక్సులను సబ్సిడీలనుంచి దూరంగావుంచే ప్రయత్నం చేస్తున్నది . అయితే ఇప్పటికీ ఈ వ్యవస్థకు చెప్పుకోదగినస్థాయిలో గ్రాంట్ల తోడ్పాటు అవసరం. (తరువాతి భాగాలు చూడండి)

ప్రతిస్థాయి సహకార సమాఖ్య ఆర్థికంగా, పాలనా (నిర్వహణా) పరంగా, చట్టపరంగా స్వతంత్రప్రతిపత్తిగల దానిలాగా భావించబడినది. ఎఎస్‌పి రాష్ట్రస్థాయి సమాఖ్య లేక శిఖర సంస్థ ఒక హోల్‌సేలర్‌గా పనిచేస్తుంది. సభ్య మ్యాక్స్‌లతో దీని సంబంధాలు ఇదమిద్ధంగా చెప్పబడి, సంస్థ వ్యూహాత్మక ప్రణాళికలో చేర్చబడ్డాయి. “ఆర్థిక పురోగతికి సంబంధించిన ప్రయోజనాలను పొందడానికి దోహదంచేసే పద్ధతులను, ప్రక్రియలను ప్రమాణీకరించడమనేది సభ్యులమధ్య ఏకాభిప్రాయ సాధనద్వారా సాధ్యమవుతుంది” అని వ్యూహాత్మక ప్రణాళిక చెబుతున్నది.

ఎస్‌హెచ్‌జి సమాఖ్యలు, ఇతర రకాల సమాఖ్యలు ఎంత నాణ్యతతో(బ్రెత్),ఏ స్థాయిలో (డెప్త్) సేవలు

అందిస్తున్నాయో గణాంకాలతో పోల్చిచూపే సమాచారం ప్రస్తుతం అందుబాటులో లేదు. సుమారు 8,000 ల పొదుపు సంఘాలు (అన్నీ కాదు, కానీ చాలావరకు ఎస్‌హెచ్‌జి సమాఖ్యలు) మ్యాక్స్ చట్టం కింద నమోదు (రిజిష్టరు) అయ్యాయి. రాష్ట్రంలో సుమారు 53% ఎస్‌హెచ్‌జి సభ్యులు పేదవారు కాగా, 63% షెడ్యూల్డు కులాలకు,షెడ్యూల్డు తెగలకు (ఎస్.సి, ఎస్.టి.) చెందినవారు (ఇడిఎ మరియు ఎపిఎమ్‌ఎఎస్,2006). ఆంధ్రప్రదేశ్‌లోని మూడు జిల్లాల్లోని 28 గ్రామాలనుంచి నమూనాగా తీసుకున్న 60 ఎస్‌హెచ్‌జిలలో 97% దాకా ఎస్‌హెచ్‌జి సభ్యులు ఏదో ఒక క్లస్టరుకు లేదా సమాఖ్యకి చెంది వున్నారు. బ్యాంకులు లేదా ప్రభుత్వంతో అనుసంధానమైనవి; స్వచ్ఛంద సంస్థలు లేదా సూక్ష్మ ఆర్థిక సంస్థలు ప్రారంభించినవి అంటూ విడివిడిగా లెక్కించడం సాధ్యపడనందున ఏపి నమూనాకు సంబంధించిన సమాఖ్యలు ఎన్ని వున్నాయో నిర్దిష్టంగా చెప్పలేం.

మహబూబ్‌నగర్‌జిల్లాలోని పరిపాలనా విభాగమైన ఊట్కూరులో, సభ్యులు చెల్లించవలసిన తలసరిఅప్పు 65 అమెరికన్ డాలర్లుకాగా, మొత్తం వ్యవస్థలోనివారందరు చెల్లించవలసిన తలసరిఅప్పు 111అమెరికన్ డాలర్లు. 91 ఎస్‌హెచ్‌జిలు, 1020 సభ్యులతో ఊట్కూరులోని జీవన్ మ్యాక్స్ ఎఎస్‌పి వ్యవస్థలోని సగటు మ్యాక్స్ కంటె పెద్దది. ఊట్కూరు మండలంలో 8,879 కుటుంబాలువుంటే (మా ఊరు, 2007), వీటిలో సుమారు 11% కుటుంబాలకు జీవన్ మ్యాక్స్ సేవలు అందిస్తున్నది. 59 అప్పు సంఘాలు, 64 పొదుపు లు సంఘాలు(అంటే మ్యాక్స్‌లో 64% బృందాలు అప్పుదారులు అయితే 70% పొదుపు చేసేవి) ఉన్నాయి. ఇక్కడ పొదుపు అంటే నిర్బంధ పొదుపు, హామీగా వుపయోగపడే డిపాజిట్ అని అర్థం.

## పట్టిక 3 : జీవన్ పరస్పర సహాయ సహకార సంఘం అప్పు చిట్టా(అమెరికన్ డాలర్లు)

| | మార్చి 2006 | మార్చి2005 | పెరుగుదల |
|---|---|---|---|
| **అప్పులు** | | | |
| క్రియాశీలకమైన (యాక్టివ్) అప్పుదారుల సంఖ్య | 148 | 109 | 35% |
| క్రియాశీలకమైన(యాక్టివ్)సంఘాలు (పొదుపులు, అప్పులు) | 68 | 20 | 240% |
| మహిళా అప్పుదారుల శాతం | 100 | 100 | |
| మొత్తం వసూలుకావలసిన అప్పు విలువ | 19886 | 6387 | 211% |
| **పొదుపులు** | | | |
| క్రియాశీలకమైన పొదుపుదారుల సంఖ్య | 59 | 69 | 14% |
| క్రియాశీలకమైన పొదుపుఖాతాల సంఖ్య (ఎస్‌హెచ్‌జిలు) | 63 | 74 | 14% |
| మహిళా పొదుపుదారుల శాతం | 100% | 100% | |
| మొత్తం డిపాజిట్ల నిల్వ (స్వచ్ఛంద) | 105 | 220 | 52% |
| మొత్తం డిపాజిట్ల నిల్వ (నిర్బంధ) | 1989 | 639 | 211% |
| సభ్యులను నిలుపుకోగలగడం | 95% | 98% | 3% |

ఎఎస్‌పి లోని క్లస్టరు మ్యాక్స్ వ్యవస్థలో జీవన్ మ్యాక్స్ ఒక ప్రత్యేక ఉదాహరణ.దైవసేవకు అంకితం చేయబడినవారిగా పేర్కొనబడే దేవదాసీలు లేదా జోగినులపై సాగే అణచివేతనుంచి మహిళలకు విముక్తి కల్పించాలనే లక్ష్యంతో మొదలైన స్థానిక ఉద్యమంనుంచి ఈ మ్యాక్స్ ఉద్భవించింది. దేవ్ (దేవుడు), దాసి (బానిస) – అంటే దేవుళ్ళతో, దేవతలతో వివాహము చేయబడిన ఆడపిల్లలు అని అర్థం. దేవాలయాలలో జరిగే తంతులో సహాయపడడానికి దేవదాసీలు వేదకాలం నుంచి ఉన్నారు. ఈ సాంప్రదాయం ఆచరించేందుకు బీద కుటుంబాలు తమ చిన్నకుమార్తెలను దేవాలయానికి సమర్పించేవారు. మొదట్లో సమాజంలో దేవదాసికి మంచి హోదా ఉండేది, కాని కాలం గడిచేకొద్దీ ఈ పద్ధతి దిగజారి గ్రామంలోని పలుకుబడిగల పెద్దలు వీరిని వెలయాళ్ళుగా ఉపయోగించడం జరిగింది. జాతీయ మహిళా కమీషను అధ్యయనం ప్రకారం, ఈ దేవదాసీలలో 50% మంది వ్యభిచారానికి తరలుతుండగా, 40% మంది నగరాలలోని వ్యభిచార గృహాలకు వెళుతున్నారు. అత్యధిక సంఖ్యలో (95%) దేవదాసిలు, ఒక్కొక్కరు నెలకు 23 అమెరికన్‌డాలర్ల కంటె తక్కువ సంపాదిస్తారు. పొదుపు మరియు పరపతి సంస్థల ఉనికి వల్ల బలం పుంజుకున్న ఈ ఉద్యమం ఫలితంగా చివరకి ఆ ప్రాంతంలో దేవదాసి వ్యవస్థ లేకుండాపోయింది. మారుమూల ప్రాంతాలలో నాయకత్వం, పోటీ స్థాయి లేక అంచెలలో స్థానాలు పొందటంఅనేవి యాజమాన్యం, సభ్యుల నియంత్రణ, పాలన అనే అంశాలను ఏవిధంగా ప్రభావితం చేస్తాయనడానికి సంబంధించిన ఎన్నో విషయాలను ఈ ఎస్‌హెచ్‌జి నెట్‌వర్క్ వివరంగా తెలియజేస్తుంది.

మహబూబ్‌నగర్ జిల్లాలోని మారుమూల గ్రామాలలో ఆర్థిక స్థాయి, సామాజిక స్థాయిపై నేరుగా ఆధారపడివున్నదనే విషయం ఆప్రాంతంలోని సంపన్నుల వర్గీకరణను గమనిస్తే తెలుస్తుంది. కులాన్నిబట్టి ధనవంతులెవరో, బీదవారెవరో చెప్పవచ్చు . పెద్దప్రోలు గ్రామంలో, 500 కుటుంబాలు వున్నాయి.వీరిలో 8 నుంచి 9 కులాలకు, ఇతర సామాజిక బృందానికి (మహమ్మదీయులు) చెందినవారున్నారు. గ్రామంలో అగ్ర కులాలైన రెడ్డి, కురవలు ధనిక, మధ్యతరగతికి చెందినవారు. స్థానిక నీటి పైపు లైనుపై వీరు అజమాయిషీసాగిస్తారు. కరువు సమయంలో ఇది కీలకమైనది. గ్రామంలో నీటిపై అదుపు బలవంతులైన ధనికుల కుటుంబాన్ని బీద కుటుంబాన్నుంచి ప్రస్ఫుటంగా వేరుచేసి చూపించే అంశం. గ్రామంలోని 20 బృందాలలో సుమారు 25% అతి పేద కుటుంబాలకు, 40% పేద కుటుంబాలకు, 25% మధ్యతరగతివారికి, 10% ధనికులకు చెందినవి. (ఒక్క బృందం మాత్రం కలగలుపుగా ఉంది). వీటిలో 7 బృందాలు జీవన్ మ్యాక్స్‌కి చెందినవి. వీటిలో 30% అతి పేదవారికి, అంతే శాతం బీద, మధ్యతరగతికి చెందినవి కాగా, సుమారు 10% ధనికులవి. (ఒక బృందం మాత్రం కలగలపుగా వుంది). గ్రామంలోని ఎస్‌హెచ్‌జిల సేవల ఆందుబాటు స్థాయిలను పోల్చిచూస్తే జీవన్ మ్యాక్స్ సేవల అందుబాటు కేవలం కొంచెం మెరుగు. మల్లిపల్లి, నిడ్గుర్తి అనే మరో రెండు గ్రామాలలో జీవన్ మ్యాక్సు సేవల అందుబాటును విశ్లేషిస్తే, మొదటి దానిలో 15 బృందాలలో కేవలం 2 బృందాలు పేదలవి అయితే, రెండవదానిలో మొత్తం 15 బృందాలు పేద, నిరుపేదలవి. నిజానికి ఈ బృందాలలో దేవదాసీలు కొద్దిమంది మాత్రమే.

**సేవల అందుబాటు పరిధి, విలువ :**

స్థానిక ప్రాథమిక వ్యవసాయం సహకార సంఘం (పాక్), భూకామందులు ఆరునెలలకి అప్పుపై 18%, 60% (ఎపిఆర్) వసూలు చేస్తున్న దానితో పోలిస్తే , జీవన్ మ్యాక్స్ ఏడాదికి 24% వడ్డీ చొప్పున 15 నెలలకి

# పట్టిక 4 : మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రత్యామ్నాయ ఆర్థిక సేవలు

| అప్పు ఇచ్చే వారు | అప్పు తీసుకునేవారు | అప్పు రకం | పొదుపులు | అందుబాటు (సభ్యులు చెప్పినట్టుగా) | ఇతరములు |
|---|---|---|---|---|---|
| ఎఎస్‌పి శిఖర సంస్థ | జీవన్ మ్యాక్స్ | టర్మ్ లోన్స్ (నియమిత కాలపు అప్పులు) అప్పులు: 18%+10% నామమాత్రం: తిరిగి ఇవ్వబడు భద్రతా డిపాజిట్టు. గడువు 15 నెలలు, నెలవారీ | నిర్బంధ డిపాజిట్లు: నిర్ణీత డిపాజిట్లు:7.5% స్వచ్ఛంద డిపాజిట్:0% | | ఎల్‌ఐసి, ఐసిఐసిఐ జీవితబీమా, అప్పుతో ముడి పడి ఉంటుంది (వార్షిక ప్రీమి యంరు.100, సహజ, ప్రమాద మరణం రెండింటికి) |
| జీవన్ మ్యాక్స్ | ఎస్‌హెచ్‌జిలు | టర్మ్ లోన్స్: 24% మరియు 10% నామమాత్రం హామీగా వుంచుకొని తిరిగి ఇవ్వబడు డిపాజిట్ గడువు:15 నెలలు, నెలవారీ వాయిదాలు | నిర్బంధ డిపాజిట్లు:5% స్వచ్ఛంద డిపాజిట్:0% | స్వయంగావెళ్లి తీసుకోడానికి అందుబాటులో వుంటాయి | సమాచారం లేదు |
| వడ్డీవ్యాపారి | వ్యక్తి | కుటుంబ ఖర్చులకు, నిర్వహణా వ్యయానికి అప్పులు 60%, గడువు లేదు, ఒకేసారి చెల్లింపు | | చాలా అందుబాటులో వుంటాయి. కాని తనఖ చుపలేని వారికి కాదు | |
| ప్రాథమిక వ్యవసాయ పరపతి సంగం | వ్యక్తి | వ్యవసాయ అప్పు 18%, నామమాత్రం నిర్ణీతకాలం: గడువు :6నెలలు, ఒకేసారి చెల్లింపు | | ఒక గ్రామంలో స్వయంగా తీసుకొనవచ్చు. కాని భూమిగల మగవారికి మాత్రమే. | |
| సంగమేశ్వర గ్రామీణబ్యాంకు (ఆర్‌ఆర్‌బి) | ఇందిరాక్రాంతి పథక గ్రామ సంస్థ (వి.ఒ) | పెద్ద మొత్తంలో అప్పు: 7%, నామమాత్రం, నెలవారి వాయిదాలు, గడువు:40 నెలలు | | ఒక గ్రామంలో స్వయంగా తీసుకొనవచ్చు. గ్రామంలో చెల్లింపులు లేని ఖాతాలు పెరుగుతున్నం దున ప్రస్తుతం అప్పులు ఇవ్వటము లేదు. | |
| వి.ఒ.(గ్రామ సంగం) | ఎస్‌హెచ్‌జి | టర్మ్ లోన్స్: 15%, నామమాత్రం గడువు:20నెలలు, నెలవారి వాయిదాలు | | స్వయంగావెళ్లి తీసుకోడానికి అందుబాటులో వుంటాయి | |
| స్టేట్‌బ్యాంక్ అఫ్ హైదరాబాద్ | ఎస్‌హెచ్‌జి | టర్మ్ లోన్స్: 10.80%, నామమాత్రం గడువు:6 నుంచి 10నెలలు, ఒకేమారు చెల్లింపు | ఎస్‌హెచ్‌జిల పొదుపు ఖాతాలు, వడ్డీలేదు - ఈ కేస్ స్టడీకి సంబంధించి పొదుపులు రు.20నుంచి రు.50 వరకు ఉన్నాయి | గ్రామాల్లో స్వయంగావెళ్లి తీసుకోడానికి అందుబాటులో ఉండవు. బ్యాంకు అధికారితో సంప్రదింపులపై ఆధారపడి వుంటుంది. | |
| ఎస్‌హెచ్‌జి | సభ్యులు | ఎస్‌హెచ్‌జిలను బట్టి రకరకాలు: సడలించుకోవడానికి వీలైన అప్పు, 24%-36% గడువు: 6-12 నెలలు | | స్వయంగావెళ్లి తీసుకోడానికి అందుబాటులో వుంటాయి | |

అప్పు ఇస్తున్నది. రెండు బృందాలతో జరిగిన ఒక ఆసక్తికరమైన చర్చలో ఆ ప్రాంతంలోని వాణిజ్య బ్యాంకులకు, ఎస్‌హెచ్‌జిలకు మధ్య అపనమ్మకం ప్రస్ఫుటంగా కనిపించింది. దేవి మరియు శ్రీలక్ష్మి బృందాల విషయంలో, బ్యాంకు అధికారులు వడ్డీరేటుతప్పుగా లెక్కిస్తున్నారని, అప్పు మొత్తాలని నెలవారీగా కాకుండా ఒకేసారి వసూలు చేస్తున్నదని, బ్యాంకు కావాలనే నియమనిబంధనల విషయంలో తికమక పెడుతున్నదని ఎస్‌హెచ్‌జిలు అనుమానిస్తున్నాయి. మల్లిపల్లి గ్రామంలో పంటఅప్పుల బకాయి పెరిగిందని బ్యాంకుబ్రాంచి ఎస్‌హెచ్‌జికి అప్పు ఇవ్వటానికి నిరాకరించింది (సిబ్బంది చెప్పిన విషయం).

బ్యాంకులు తక్కువ వడ్డీకి ఋణాలు ఇవ్వటాన్ని ఎస్‌హెచ్‌జిలు మెచ్చుకున్నా, ఇటువంటి సమస్యలవల్ల చాలావరకు మ్యాక్సునే ఎంచుకున్నారని మేము మాట్లాడిన చాలా ఎస్‌హెచ్‌జిలు తెలిపాయి.

అయితే జీవన్ మ్యాక్స్, ఎస్‌హెచ్‌జిల మధ్య సంబంధానికి కొత్త సవాళ్ళు ఎదురవుతున్నాయి. ఆర్థికంగా వెనుకబడ్డ కులాలవారికి, ముఖ్యంగా దేవదాసీలకి, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడంకోసం, పరపతి అవకాశాలు కల్పించడంకోసం ఎస్‌హెచ్‌జిలకి, జీవన్ మ్యాక్స్‌కి మధ్య సంబంధాలు ఏర్పడినవి. కాలక్రమేణ,కొత్తరకం గ్రామస్థాయి మ్యాక్స్ నమూనా ఆధారంగా ఇందిరా క్రాంతి పథం వచ్చింది.రాష్ట్రప్రభుత్వ విధానాలు బ్యాంకులతో ఎస్‌హెచ్‌జిల అనుసంధానాన్ని బలపరిచాయి.దీనితో, మ్యాక్స్‌నుంచి విడిచిపోవడానికి ఎస్‌హెచ్‌జిలకు కొన్ని కారణాలు దొరికాయి. జీవన్ మ్యాక్స్‌లో కొనసాగుతున్న ఎస్‌హెచ్‌జిలు తాము కొనసాగటానికి అక్కడ వడ్డీరేట్లు తక్కువని, పెద్ద మొత్తాలలో అప్పుదొరుకుతుందని, సిబ్బంది తమపట్ల సాదరంగా వ్యవహరిస్తారని కారణాలు చెబుతున్నారు .

ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ఆర్థిక రంగం సంక్లిష్టతదృష్ట్యా, ఎస్‌హెచ్‌జి సభ్యులు తరచు ఒకటి కంటె ఎక్కువ మ్యాక్సులనుంచి అప్పు పొందుతారు(ఇక్కడ, జీవన్ మ్యాక్స్ నుంచి, ఐకెపి మ్యాక్సు నుంచి). అమీన్‌పేట గ్రామంలోని ఒక ఎస్‌హెచ్‌జితో జరిపినచర్చల్లో ఆఎస్‌హెచ్‌జి మూడురకాల బాహ్య వనరులనుంచి అప్పు పొందిన విషయం వెల్లడైంది. ఎస్‌హెచ్‌జినుంచే కాకుండా, సభ్యులు బయట చాలాచోట్లనుంచి అప్పు తీసుకుంటున్నందున కుటుంబస్థాయిలో ఈ అప్పువనరులు మరింత ఎక్కువగా వున్నాయి. ఒక గ్రామీణ కుటుంబం రెండువారాలకొకసారి కొత్త అప్పుతీసుకుంటుంది (బసు, 2006). ఇవి బ్యాంకులనుంచికాని, ఐకెపి లేదా జీవన్‌నుంచికాని కావచ్చు. ఐకెపి కొత్త నమూనా మ్యాక్సును (గ్రామం ఆధారంగా) అమలుచేస్తుండడాన్ని, ప్రభుత్వ కార్యక్రమముగా దానికి వస్తున్న పేరుప్రతిష్టలనుబట్టి చూస్తే, ఎప్పుడో ఒకప్పుడు జీవన్ నుంచి ఎస్‌హెచ్‌జిలు విడిపోయి, గ్రామసంస్థ (వి.ఒ)లో చేరే అవకాశం వుందన్నమాట.

ఆర్థిక సేవలు అందించే సంస్థను ఎంచుకొనటానికి చాలా ఎస్‌హెచ్‌జిలు చూసే అసలు అంశం సకాలంలో అప్పుల పంపిణీ. అయితే, సమాఖ్యలనుంచి ఎస్‌హెచ్‌జిలు వైదొలగడానికి కారణాలు ఇవీ అంటూ నిర్దిష్టంగా చెప్పటం కష్టం. ఎందుకంటే సభ్య ఎస్‌హెచ్‌జిలు తమ వాటాధనాన్ని వాపసు తీసుకునే సందర్భం దాదాపుగా లేదు. జీవన్ మ్యాక్స్ వంటి వేరే సంస్థల నుంచి రెండు సంవత్సరాలుగా అప్పు తీసుకుంటున్న వాటిని వైదొలగిన ఎస్‌హెచ్‌జిలుగా మేము పరిగణనలోకి తీసుకున్నాము. మేము మాట్లాడిన ఎస్‌హెచ్‌జి లలో సకాలంలో అప్పు దొరుకుతున్నందువల్ల జీవన్ మ్యాక్స్‌నే ఎంచుకున్నట్టు 50% పేర్కొనగా; తమకు అక్కడ సకాలంలో అప్పు దొరకనందువల్ల, ఐకెపి అప్పు తక్కువ వడ్డీకి దొరుకుతున్నందువల్ల జీవన్ మ్యాక్స్‌నుంచి విరమించుకున్నామని

వైదొలగిన ఎస్‌హెచ్‌జిలవారు (ఎంచుకున్న నమూనాలోని11లో 3) అన్నారు. మల్లిపల్లి గ్రామంలోని సరస్వతి మహిళా సంస్థ అనే గ్రామ సంస్థ (వి.ఒ) లో విరమించుకున్న ఒక ఎస్‌హెచ్‌జి "ఐకెపి ఒక ప్రభుత్వ కార్యక్రమం, మేము చాలా ప్రయోజనాలు (సామాజిక వ్యవస్థాగత నిధి) పొందవచ్చు, వడ్డీ తక్కువ, సంఘం గ్రామంలోనే ఉంది. మేము తరచూ కలుస్తూ ఉంటాము. సకాలంలో అప్పు అందుతుంది" అని వివరించింది. ఈ ఎస్‌హెచ్‌జి ఇంకా నిబంధనల పరంగా జీవన్ మ్యాక్స్‌నుంచి విరమించుకున్నట్టు కాదు, కాని జీవన్ ఇచ్చే అప్పుపై వారికి ఎటువంటి ఆసక్తి లేదు. ప్రభుత్వ కార్యక్రమం కాబట్టి తమకు తక్షణ ప్రయోజనాలు నెరవేరుతాయి అని ఒక ఎస్‌హెచ్‌జి సభ్యులు భావించడాన్నిబట్టిచూస్తే, ఈ సంబంధంలో అవకాశవాదం వున్నట్టు కనిపిస్తుంది.

వెనుకబడిన ప్రాంతాలలో జీవన్‌కి ఉన్న ఒకేఒక నిజమైన సవాలు, సభ్య యాజమాన్యం కలిగిన మరొక సంస్థ వుండడం. వెనుకబడిన ప్రాంతాల ప్రజలు వాణిజ్య బ్యాంకులకంటె సభ్య యాజమాన్యంగల సంఘాలను విశ్వసిస్తారు. వాటిని నమ్మకమైన వనరులుగా భావించి వాటి వైపే మొగ్గు చూపుతారు. ఇందువల్ల నాయకత్వ అభివృద్ధి, పొదుపులపై అదుపు వంటి ప్రయోజనాలు కలుగుతాయి. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలలో సైతం వెనుకబడిన గ్రామీణ ప్రాంతాలలో సభ్య యాజమాన్య సంస్థలు చొచ్చుకుపోతున్నప్పటికి, ఎస్‌హెచ్‌జి సమాఖ్యలను దృష్టిల వుంచుకుని చూసినపుడు ఎస్‌హెచ్‌జి సభ్యులకు, మ్యాక్సులకుమధ్య సంబంధాలు రానురాను మరింత యాంత్రికంగా తయారవుతున్నాయా? కేవలం ఆర్థిక అనుసంధానాలకే పరిమితమవుతూ, సామాజిక అంశాలపై కలిసి పని చేయడాన్ని, విస్తృత ఆర్థిక ప్రయోజనాలను విస్మరిస్తున్నాయా? సభ్య యాజమాన్య సంస్థలు కేవలం తమ సామాజిక సమీకరణ నైపుణ్యాలపైన, పాలనా వ్యవస్థపైన ఆధారపడి ఉత్పాదనలను, సేవలను రూపొందించడం కాకుండా; బ్యాంకులు, సూక్ష్మ ఆర్థికసహాయ సంస్థలవంటి వాణిజ్యపరంగా సేవలు అందించే ఎలాంటి సంస్థతోనైనా పోటీ చేయగలిగే విధంగా వివిధ రకాల ఉత్పాదనలను, సేవలను రూపొందించుకొనవలసిన అవసరాన్ని యిది సూచిస్తున్నదా?

**సేవల అందుబాటు**

ఈ మ్యాక్స్‌ల నాణ్యతను నిర్ధారించే (రేటింగ్) అధికారికమైన ప్రామాణిక విధానమేదీ లేదు. అయితే, ఎఎస్‌పి కిందటిసారి(2002లో) తనమ్యాక్స్‌లకు నాణ్యతాస్థాయిని నిర్ధారింపజేసినపుడు (ఏపిమాస్‌చే) జీవన్ మ్యాక్స్‌కి 'బి' రేటు వచ్చింది. నాలుగు అంశాల ఆధారంగా జరిగే ఈ నాణ్యతా నిర్ధారణలో ఆర్థికపరమైన వాటితోపాటు ఇతర కొలమానాలుకూడా ఉన్నాయి. దక్షిణాసియాలోనే ప్రసిద్ధిచెంది, ఢిల్లీ ప్రధాన కేంద్రంగా పనిచేసే ఎమ్-క్రిల్ (ఎం.సి.ఆర్.ఐ.ఎల్) అనే నాణ్యతా నిర్ధారణ సంస్థతో కలిసి, ఏపిమాస్ నాణ్యతను అంచనా కట్టే గ్రేడ్స్ (జిఆర్ఎడిఇఎస్) అనే పద్ధతిని రూపొందించింది. ఏపిమాస్ అంచనా వేసే ప్రధానాంశాల మొదటి అక్షరాలతో ఏర్పడిన పదబంధమే గ్రేడ్స్ : గవర్నెన్స్ (పాలన), రిసోర్సెస్ (వనరులు) ఎస్సెట్ క్వాలిటీ (ఆస్తుల నాణ్యత), డిజైన్ ఆఫ్ సిస్టమ్స్ (పద్ధతుల రూపకల్పన) మరియు ఇంప్లిమెంటేషన్ (ఆచరణ), ఎఫీషియన్సీ (సమర్థత) మరియు ప్రాఫిటబిలిటీ (లాభదాయకత) , సర్వీసెస్ టు ఎస్‌హెచ్‌జీస్ (ఎస్‌హెచ్‌జిలకు సేవలు) మరియు ఎస్‌హెచ్‌జి పెర్‌ఫామెన్స్ (పనితీరు) అనేది గ్రేడ్స్ పదబంధానికి వివరణ.. 2005లో జీవన్ మ్యాక్స్ మొత్తం ఆస్తుల్లో 46% బాహ్య వాణిజ్య పెట్టుబడి ఉంది. మ్యాక్స్‌లో యాజమాన్య భావనపై ఇది ఏవిధంగా

ప్రభావం చూపిస్తుందో తరువాతి భాగంలో మనం చూస్తాము. వాణిజ్య బాధ్యతలలో(లయబిలిటీస్) ఎఎస్‌పికి భారీ వాటా ఉంది. ఏఎస్‌పి యొక్క అప్పులకు పెట్టుబడి సిండికేట్ బ్యాంకు, ఐసిఐసిఐ, కెనరా బ్యాంకు, మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ నుంచి వస్తున్నది. ఇందువల్ల మ్యాక్సు అప్పులు ఇవ్వటానికి సభ్యుల పొదుపులపై చాలా తక్కువగా, బయటినుంచి తెచ్చిన ఋణాలపై ఎక్కువగా ఆధారపడుతున్నది.

దాతృత్వ సంస్థలు ఎఎస్‌పి వ్యవస్థలోని అన్ని స్థాయిలకు– శిఖరస్థాయి, క్లస్టరు మరియు ఎస్‌హెచ్‌జి–రాయితీ (సబ్సిడీ) ఇచ్చాయి. 2005లో, శిఖరస్థాయిలో ఎఎస్‌పికి నిర్వహణపరమైన స్వయం సామర్థ్యం 25% మాత్రమే మరియు ఆర్థిక స్వయంసామర్థ్యం 24% కాగా, 2006లో నిర్వహణా స్వయం సామర్థ్యం కొద్దిగా మెరుగై 29% (2006 బిడిపి) అయినది. క్లస్టరు మ్యాక్సుకి కేటాయించవలసిన చాలా ఖర్చులు శిఖర సంస్థే భరిస్తూ వచ్చింది. ఫలితంగా జీవన్ మ్యాక్స్ నిర్వహణా స్వయం సామర్థ్యం 112% చాలా ఎక్కువగా కనిపిస్తుంది, దాని ఆర్థిక స్వయం సామర్థ్యం (95%) లో అంతర్గత ఖర్చులు (సంస్థాగత ఖర్చులు) (అంతర్గత నియంత్రణ, నివేదిక, శిక్షణ మొదలైనవి) కనిపించవు. దాని తరఫున ఎఎస్‌పి శిఖరసంస్థే భరిస్తున్నది. మారుమూల ఎస్‌హెచ్‌జి సభ్యుల వరకు పోగలగటానికి గల ముఖ్య కారణాలలో దాని నిర్వహణా ఖర్చులు (ఒఇఆర్ 7.8%) ఒకటి.

ఎఎస్‌పి వ్యవస్థలో సంబంధాల ముఖ్యమైన నిర్ణాయకాలు రెండు: అప్పులు ఇచ్చేందుకు బాహ్య నిధులపై ఆధారపడటం; రాయితీ. మ్యాక్స్ వ్యవస్థలో మండలస్థాయి మ్యాక్స్‌లు స్వయంప్రతిపత్తి , స్వయం నిర్వహణ, స్వపరిపాలన కలిగిన సంస్థలు. కనుక, శిఖర సంస్థ వారికి వివిధ అవకాశాలలో ఒకటిగా వుండాలేకాని అప్పు లిచ్చే గుత్తాధిపతిగా మారకూడదు. (ఎఎస్‌పి శిఖరసంస్థ ఈ విషయాన్ని బాగా గుర్తించింది). హైదరాబాదుకి సమీపంలో ఉన్న మ్యాక్స్ ఈవిధంగా ఎదిగి, మండల మ్యాక్స్‌లు శక్తివంతమై ఇప్పుడు బ్యాంకుల నుంచి నిధులను మ్యాక్స్ కంటే తక్కువ వడ్డీరేటుకి తీసుకొనగలుగుతున్నాయి. ఇచ్చేవారు (ఎక్కువగా వాణిజ్యబ్యాంకులు) మరీ మారుమూల ప్రాంతాలు కాకపోతే, ప్రత్యక్ష సంబంధాలను సమర్థవంతంగా పర్యవేక్షించగలగటమే బహుశ, ఇందుకు కొంతవరకు కారణంకావచ్చు. మారుమూల ప్రాంతాల విషయంలో ఇప్పటికీ ఇవి ఎఎస్‌పి సంస్థకే ప్రాధాన్యం యిస్తాయి.

రాష్ట్రస్థాయి మ్యాక్స్‌కి, ఎస్‌హెచ్‌జిలకి మధ్య అనుసంధానకర్తలు మండల సమాఖ్యలు. ఎందుకంటే ఇది హైదరాబాదు నుంచి ఎస్‌హెచ్‌జిలను నిర్వహించలేదు. దిగువనుంచి ఎగువకు పరిశీలిస్తే, ఈ మండల స్థాయి మధ్యంతర ఆర్థిక సంస్థలు తమకు కావలసిన దోహదాలను(ఇన్‌పుట్స్) ఎంత బాగా అందుకోగలవు అనే విషయంపైనే బహుశా ఈవ్యవస్థ మరింత స్వయంసామర్థ్యం సాధించటం వైపు పురోగమించేలా చేయగలదు. అంచెల మధ్య ఆర్థిక సంబంధాల రూపకల్పన విషయంలో దీనిని అప్పు అవసరాలను నిర్మాణాత్మకంగా అర్థం చేసుకొని, దాని ఆధారంగాచేస్తే కొంత తోడ్పడగలదు. క్రింది స్థాయి నుంచి పైకి సమాచారం చేరవేత (రిపోర్టింగ్) పద్ధతులు, సామర్థ్యం పెంపుదల విధానాలుకూడా మొత్తం సంస్థాపరంగా సమాచారం చేరవేతను మెరుగుపరుస్తుంది. కనీసం, మెరుగుపరచవలసిన బాధ్యతను పంచుకుంటూ, నిర్దిష్ట విధానం ప్రకారం మెరుగుపరచవలసిన అంశాలను స్పష్టంగా తెలుపుతుంది.

**బాక్స్ 1 : శిఖర మరియు మండల మ్యాక్సుల సిబ్బందితో సంప్రదింపులు**

"ఎఎస్‌పి మాకు ముఖ్య ఆధారం, వారు లేకుండా మా ఉనికి లేదు. మేము మెల్లగానైనా నిలకడ సాధిస్తున్నాము. అప్పు దరఖాస్తు చేసేటపుడు, శిక్షణ పొందేటపుడు మేము ఎఎస్‌పి సిబ్బందితో సంభాషిస్తాము. వారు మమ్మల్ని ఇంకా ఇంకా శిక్షణ పొందమని అడుగుతూ ఉంటారు. దానివల్ల ఏమి ప్రయోజనము? వారు నేర్పించేది మాకు ముందే తెలుసు. ముఖ్యమైన విషయం ఏమిటంటే మా అవసరాలకు సకాలంలో అప్పు ఇవ్వటం గురించి వారు ఆలోచించాలి, లేకపోతే మా సభ్యులు మమ్మల్ని ప్రశ్నిస్తారు, మేము ఎందుకు ఆలస్యం చేస్తున్నామని అడుగుతారు".

"ఈ సమస్య ఉందని మాకు తెలుసు – అయితే సకాలంలో సరైన నివేదికలు అందకపోవడం ఒక సమస్య. అప్పు దరఖాస్తులు కూడా సరిగా పూర్తి చేయరు, కనుక అన్నీ సక్రమంగా ఉండేట్టు చేయటానికి మేము చాలా శ్రమపడవలసి వస్తుంది. అప్పుడే మేము అప్పు విడుదల చేయగలము. మా భాగస్వాములు, వాణిజ్య బ్యాంకులు కూడా క్రోడీకరించిన నివేదికలు (కన్సాలిడేటెడ్) కాకుండా సవివరమైన మంచి నివేదికలు చూడాలని కోరతారు, వారిలో కొందరు ఎస్‌హెచ్‌జి సూచికలను చూడటం వరకూ వెళతారు. వారికి మేము జవాబుదారీ కాబట్టి , శిక్షణవల్ల నివేదికలు తయారుచేయటం మెరుగౌతుందని అనుకుంటున్నాము. పరిస్థితులు మారుతూ ఉంటాయి కనుక శిక్షణ తప్పదు, మ్యాక్సులకి మేము ఉచితంగా శిక్షణ ఇస్తామన్నా వారు వద్దంటున్నారు.)

తమ గణకులకు (బుక్‌కీపర్లు) మార్కెట్ రేటు ఆధారంగా రుసుము చెల్లించగలిగిన ఎస్‌హెచ్‌జీలు, సబ్సిడీపై ఆధారపడటంనుంచి మార్కెట్ విధానంవైపు మరలుతున్నట్టు సూచనలు గమనించడం జరిగింది. తమకి వచ్చే రుసుమునుంచి ఇతర అంచెల ఖర్చులుకూడా ఇవి భరించగలుగుతున్నాయి. అయితే, మార్కెట్ విధానం రెండువైపులా పని చేయాలి. మండళ్ళు తమకు ఎగువనవున్న అంచల ఖర్చులు భరిస్తూ వుంటే, పై అంచెలు వీటికి ద్రవ్యాన్ని, మార్కెట్‌కు అనుగుణమైన ఉత్పాదనలను అందివ్వాలి. సేవలు అందించటంలో ముఖ్యంగా గమనించిన లోపం ఇదే. ప్రస్తుతం ద్రవ్యలావాదేవీలు శిఖరస్థాయిలో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మండల మ్యాక్స్‌లు ఇక్కడ డిపాజిట్లు (పొదుపులు) చేయవచ్చు మరియు అప్పులు ఇచ్చుకొనటానికి నిధులు తీసుకొనవచ్చు.

మారుమూల ప్రాంతాలకు వ్యాపించి వున్న పలుఅంచెల వ్యవస్థలు పరిష్కరించవలసిన ముఖ్యమైన సమస్య ఏమిటంటే , మారుమూల విభాగానికి లేదా సభ్యులకు– శిఖరసంస్థకు మధ్య సమాచారం చేరవేత సరిగా జరగకపోవటం, మొత్తం వ్యవస్థలోనే ఇది కొంత ఉద్రిక్తతకి దారి తీయవచ్చు. మొత్తంమీద, శిఖర సంస్థలనుంచి దూరంగా ఎదగటాన్ని జాగ్రత్తగా నిర్వహించాలి, అప్పు అవసరాలకు అనుగుణంగా ఆర్థిక సంబంధాలను రూపొందించుకుని, సామర్థ్యాన్ని పెంచుకుంటూ, నివేదిక రూపకల్పన నైపుణ్యాన్ని పెంచుకున్నందువలన ప్రయోజనం పొందవచ్చు.

## సభ్యత్వ యాజమాన్యంగల ఈ సంస్థ

## వెనుకబడిన ప్రాంతాలవరకు విస్తరించటానికి తోడ్పడిన విషయం ఏమిటి?

ఎస్‌హెచ్‌జి సమాఖ్యలలో సభ్యత్వ యాజమాన్యం ఎస్‌హెచ్‌జి నెట్‌వర్క్‌పై సభ్యుల నియంత్రణ పెరగటానికి ముఖ్యమైన మొదటి మెట్టు 1995లో ఎపి మ్యాక్స్ చట్టం రూపొందటం. సమాఖ్య వ్యవస్థలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవటానికి, పరిపాలనకు ఇది (ఈ చట్టం) పునాది వేసింది. 1995కి ముందు అమలులో వున్న సహకార చట్టం వాతావరణంలో ఇది సాధ్యమై ఉండేదికాదు. ఎస్‌హెచ్‌జి నెట్‌వర్క్‌లో త్రికోణాకారంలో (పిరమిడ్),అంచెలవారీగా పరిపాలనా, యాజమాన్య నిర్మాణం ఉండి, ఆధారస్థాయిలో (బేస్‌లో) ఉన్న సభ్యులు అన్ని స్థాయిల మ్యాక్సులపై యాజమాన్యం కలిగి వున్నారు. మ్యాక్సుల విషయంలో చట్టంలో నిబంధించినట్లుగా రాష్ట్ర ప్రభుత్వ జోక్యం పరిమితమై ఉండటం, వివిధస్థాయిలలో అంచెలవారీగా ప్రాతినిధ్యం, ఎన్నికలు ఉండటం మహిళా సభ్యులలో నిజమైన నాయకత్వం బయటపడటానికి వీలు కల్పించింది. నిర్ణయాలు చేసే ప్రక్రియలలో మహిళలకు అవగాహన కల్పించింది. ఎఎస్‌పి పాలకవర్గంలో చాలావరకు ఎస్‌హెచ్‌జి స్థాయి పదవులనుండి వచ్చినవారే కావడంతో, ఇప్పుడు ఉన్నత ప్రభుత్వాధికారులతో, బ్యాంకులతో, దాతలతో (డోనర్లు) ఆత్మవిశ్వాసంతో వ్యవహరించటం, సంప్రదింపులు జరపటంతోపాటు నిపుణులైన నిర్వహణాబృందం తమకు జవాబుదారీగా కలిగి వున్నారు.

ఎస్‌హెచ్‌జి నాయకులు రెండవ అంచె మ్యాక్స్‌లో మహాసభ అవుతారు. ఇదేవిధంగా రెండవ అంచె మ్యాక్స్ ప్రతినిధులు రాష్ట్రస్థాయి మ్యాక్స్ మహాసభగా ఏర్పడతారు. ఎస్‌హెచ్‌జి నాయకులను ఎస్‌హెచ్‌జి సభ్యులు ఎన్నుకుంటారు. ఎస్‌హెచ్‌జి నాయకులు స్థానిక మ్యాక్స్ పాలకవర్గంగా ఎన్నిక అవుతారు. స్థానిక మ్యాక్స్ పాలకవర్గాలు తిరిగి తమ ప్రతినిధులను రాష్ట్రస్థాయి ఏఎస్‌పి పాలకవర్గంగా పంపుతారు. అన్నిస్థాయిలలో నిబంధనలమేరకు (ఫార్మల్లీ) అత్యున్నత నిర్ణయాధికారం మహాసభదే . ఎస్‌హెచ్‌జి నాయక ప్రతినిధులు జీవన్ మ్యాక్స్ మహాసభగా ఏర్పడతారు. వీరు తమనుండి 11-15 మందిని పాలకవర్గంగా ఎన్నుకుంటారు. అదేవిధంగా, ఏఎస్‌పికూడా 12 మంది పాలకవర్గ సభ్యులను కలిగివుంది.

నిజానికి, సభ్యత్వ యాజమాన్యాన్ని ఇటువంటి స్థాయివరకు సాధించటంలో చాలా మ్యాక్సులు సఫలీకృతమయ్యాయని వాదించవచ్చు. ఏఎస్‌పి విషయంలో సాధారణంగా, జీవన్ మ్యాక్స్ విషయంలో ప్రత్యేకించి కనిపించేది వాటి నాయకత్వ పురోగతి, సామాజికపరమైన కూర్పు. గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో ఓ కొత్త తరహా ఉన్నతవర్గం (ఎలీట్) ఏర్పడటానికి ప్రాతినిధ్యం వహిస్తుంది జీవన్ మ్యాక్స్. సాంప్రదాయకంగా అణచివేయబడిన మహిళలు వీరు. ఎన్నుకోవటానికి, ఎన్నిక కావడానికి, విధానాలు ఏర్పాటు చేసుకోవడానికి, నిర్ణయాలు తీసుకోవడానికి మొట్టమొదటిసారి అవకాశం ఇవ్వబడినవారు. నిజానికి మహిళా స్వయం సహాయక బృందాల, వాటి సమాఖ్యల ఉనికే, వివక్షాపూరితమైన సాంప్రదాయిక ఆధిపత్య వ్యవస్థను సవాలు చేయటంలో విజయానికి సంకేతం. ఇందుకు అదనంగా, ఏఎస్‌పి వ్యవస్థ, తన విధానం ప్రకారం, దళిత మహిళలను చేర్చుకొని సభ్యత్వంలో,

నాయకత్వంలో వెనుకబడిన కులాల, తరగతుల మహిళలకు ప్రాతినిధ్యం కల్పిస్తున్నది. కులవ్యవస్థను ఛేదించుకుంటూ వెళ్ళటానికి ఇది అవకాశం కల్పిస్తుంది. ఉదాహరణకి మేము సందర్శించిన గ్రామాలలో ఒకదానిలో ఉన్న రెడ్డి (అగ్ర కులం) మహిళా బృందం, బహుశా మహిళలు బయటకు మీటింగులకు వెళ్ళడం పట్ల ఉన్న కట్టుబాట్లవల్ల కావచ్చు, తన ప్రతినిధులను ఎప్పుడూ మహాసభకు పంపలేదు. అదే, తక్కువ కులాల మహిళలు అనేకమంది ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఇది సాధారణమైన విషయం కాదు. ఇతర పొదుపు సంఘాలలో రెడ్డి నాయకత్వం అధికంగా ఉండటం నివేదికల ద్వారా తెలుస్తున్నది (స్టువర్ట్ అండ్ కన్నెగంటి, 2003). ఏఎస్‌పి సిబ్బంది మాటల్లో చెప్పాలంటె, మా సభ్యుల్లో, నాయకుల్లో (ఎస్‌హెచ్‌జి మరియు సమాఖ్య) 90% మించి దళితులే.

**బాక్స్ 2 :**

**ఊట్కూరు మండలం పెదపోర్ల గ్రామంలోని ఒక ప్రతినిధి బృందంతో చర్చలు(ఎఫ్‌జిడి)**

"సంఘం సమావేశాలకు నేను హాజరు కాను. వెళ్ళడానికి నాకు సమయం దొరకదు. నాక ఆసక్తల్లా అప్పు పొందడమే. ఎవరైనా ఇస్తే మంచిదే" అని ఒక రెడ్డి (అగ్ర కులం) మహిళా బృందం నాయకురాలు అన్నది. దగ్గరలో నిలబడి ఉన్న ఆమె భర్త కూడా హిందీలో, ఇంగ్లీషులో మాట్లాడుతూ, "అతి పేదవాళ్ళకే అధిక ప్రయోజనాలు. మేము ఇటుఅటు కాకుండా పోతిమి (తాము ఇటు ప్రయోజనాలు పొందగలిగే అతి బీద స్థాయిలోఉండటం కానీ, అటు మంచి ఉన్నత ప్రమాణాల్లో జీవితం గడిపేందుకు తగిన ధనిక వర్గానికి చెందినవారంకానీ కాదని భావం). మాకు తక్కువ వడ్డీకి పెద్ద అప్పులు దొరికేట్టయితే, మా ఎస్‌హెచ్‌జి మహిళలు కూడా సమావేశాలకు హాజరవుతారు. మీరు మాకు తక్కువ వడ్డీకి అప్పులు ఇస్తారా?" అన్నాడు.

తరువాత తక్కువ కులం ఎస్‌హెచ్‌జి సభ్యులు మాతో ఏమని చెప్పారంటే. "ఆమె రెడ్డి కులస్తురాలు. ఆమె తన భర్త ముందు మాట్లాడను కూడా మాట్లాడదు. దళితులు, దేవదాసీలు హాజరైన సమావేశానికి వాళ్ళు (సాధారణంగా రెడ్డి కులస్తులని భావం) ఆమెను రాను కూడా రానివ్వరు. వడ్డీ తక్కువ అప్పులు అనేది కేవలం ఒక సాకు మాత్రమే. మా పండగలు వేటిల్లోనూ వాళ్ళు పాల్గొనరు. ఇతర గ్రామాలలో పెద్ద కులస్తులు బీదవారికి సాయం చేయడం, ముఖ్యంగా పండుగ రోజుల్లో భోజనాలు పెట్టడం, వంటివి నేను చూశాను. కానీ మా గ్రామంలో వాళ్ళెప్పుడూ సాయం చెయ్యరు – కరువు కాలాన్ని వదిలేయండి కనీసం పండుగ రోజుల్లో ఒక్క మిఠాయి కూడా పంచరు." అని.

మాక్స్ సిబ్బంది గమనించినట్టు, కులభేదాలు బాగా స్పష్టంగా కనిపిస్తాయి. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో. 'మాదిగ్రాం(కడు బీదవారు, తక్కువ కులస్తులు) ఎస్‌హెచ్‌జిలకు చెందిన నాలుగు బృందాల నాయకురాళ్ళు మంచి అవగాహన కలిగి వుండడం, మహాసభలో పాల్గొనడం జరిగింది. రెండవ అంచె సంస్థలో పద్ధతుల గురించి రెడ్డి బృందాల నాయకురాళ్ళు, సభ్యులకన్నా వీరు ఎక్కువ అవగాహన కలిగి

వుండడం, మాట్లాడడం జరిగింది. వారిలో నాయకత్వం మరింత వృద్ధి చెందడానికి, సంస్థలపై పట్టు కలిగివుండడానికి దారితీసింది బహుశా ఈ తక్కువ కులమనే భావనేనేమో.

ఎస్‌హెచ్‌జి స్థాయిలో, ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో, ప్రతివారిలో నాయకత్వ లక్షణాలు, అక్షరాస్యత ఉండటం అనేది సాధ్యపడకపోవచ్చని సభ్యులు అంగీకరిస్తారు. ఎస్‌హెచ్‌జి స్థాయిలో అదే గ్రామం వారు 15–20 మంది సభ్యులే వుంటారు గనుక, నాయకత్వంలో మార్పిడి జరగకపోయినా, నాయకురాళ్ళు నిర్వహణాపరమైన నిర్ణయాలను ఏకపక్షంగా తీసుకున్నాకూడా వారిని నిశితంగా పర్యవేక్షించవచ్చు. ఇటువంటి నాయకత్వం వల్ల కలిగే పెత్తందారీతనంతో ఏర్పడే చిక్కులను, ఉదాహరణకి అప్పులు మరియు తిరిగి చెల్లింపులపై నిర్ణయాలు, పూర్తిగా తొలగించలేకపోయినా,కొంతవరకు నియంత్రించడానికి సహాయపడుతుంది. కానీ ఈ కొత్త ఉన్నత వర్గాలవారుకూడా పాత అలవాట్లకు లోను కావచ్చు. రెండవ అంచెలో ఉన్నత వర్గాల అజమాయిషీ వల్ల చిక్కులు తలెత్తుతాయి. జీవన్ మ్యాక్స్ మహాసభల్లో, అజెండా విషయంలోను, ఏ పథకాలను మరియు హక్కు భుక్తంగా రావలసిన వాటిని (ఎన్‌టైటిల్‌మెంట్స్) ఎంపిక చేసుకోవాలనే విషయంలోను, బకాయిపడ్డవారిలో ఏ సభ్యుల పట్ల చర్య తీసికోవాలనే విషయంలోను, కనీసం ఎస్‌హెచ్‌జి నాయకురాళ్ళనుకూడా సంప్రదించకుండా అప్పులను మంజూరు చెయ్యటంలోను ఈ కొత్త ఉన్నత వర్గాలవారు అజమాయిషీ చేయవచ్చు. "మహాసభలో నిర్ణయాలు చేయడానికి నిజానికి నా అవసరమే లేదు. నేనసలెందుకు వెళుతున్నానో నాకే తెలియకుండా వుంది. వాళ్ళు (పాలకవర్గం) చేసేది బకాయిదార్ల పేర్లు చదవటమే. నేనేమీ మాట్లాడను, గొడవ పడటం ఇష్టంలేదు కాబట్టి. ఎవరూ ఏమీ మాట్లాడరు" అంటూ మహబూబ్‌నగర్ జిల్లా, పద్దపొర్ల గ్రామంలోని శ్రీలక్ష్మి బృంద నాయకురాలొకరు ఆరోపించారు.

మాక్స్ యొక్క సాధారణ సభ్యులు దృష్టి కేంద్రీకరించి చేసే చర్చలలో, ఎస్‌హెచ్‌జి స్థాయిలో నిజమైన సభ్య యజమాని బహిర్గతమవుతారు. ఎస్‌హెచ్‌జి సభ్యులు కలిసి నిర్ణయాలు చేస్తారు. నాయకులను సవాలు చేయగలరు, ఎవరితో సంబంధం (లింక్) పెట్టుకోవాలి అనేది కలిసి ఎంపిక చేస్తారు. మేం సేకరించిన నమూనాలలో ఎస్‌హెచ్‌జి నాయకురాళ్ళు కానీ పెద్ద అప్పులు పొందినవారుగానీ ఇతర సభ్యులపై ఆజమాయిషీ చేయటం అనేది ఎక్కడా జరుగలేదు తారసపడలేదు. అయితే, ఇలాంటి ఆజమాయిషీ అనేది ఎప్పటికీ ఉండదు అనడం కాదు, కానీ చాలా అరుదుగా వుంటుంది. అది జరిగినప్పుడు, చాలావరకు బృంద నాయకురాళ్ళు పెద్ద అప్పులు తీసుకునే సందర్భాలలో జరుగుతుంది.

మాక్స్ సాధారణసభ్యుల ఫోకస్‌గ్రూప్ (ప్రతినిధి బృందం) చర్చలలో, ఎస్‌హెచ్‌జి స్థాయిలో నిజమైన సభ్య యాజమాన్యం అంటే ఏమిటో బహిర్గతమవుతుంది. ఎస్‌హెచ్‌జి సభ్యులు కలిసి నిర్ణయాలు చేస్తారు, నాయకులను నిలదీస్తారు,తాము ఎవరితో అనుబంధంకలిగివుండాలో కలిసి ఎంపిక చేస్తారు. మేం సేకరించిన నమూనాలలో ఎస్‌హెచ్‌జి నాయకురాళ్ళు కానీ, పెద్ద అప్పులు పొందినవారుగానీ ఇతర సభ్యులపై అజమాయిషీచేయటం అనేది ఎక్కడా తారసపడలేదు. అయితే, ఇలాంటి అజమాయిషీ అనేది వుండనేవుండదు అనిచెప్పడంకాదుకానీ, చాలా అరుదుగా వుండవచ్చు. అదికూడా చాలావరకు బృంద నాయకురాళ్ళు పెద్దఅప్పులు తీసుకోవడం రూపంలో ఆ అజమాయిషీ చోటుచేసుకోవచ్చు.తిరిగి చెల్లించగలిగే స్తోమతను,

అప్పు ఉపయోగాన్ని దృష్టిలో వుంచుకొని అప్పుల పరిమాణాన్ని నిర్ణయిస్తారుకనుక,ఇతర సభ్యులు ఇది తమను దోపిడీచేయడంగా భావించవలసిన పనిలేదు. (ఇడిఏని మరియు ఎ.పి.ఎం.ఏ.ఎస్, 2006 ని కూడా చూడండి)

ఒకేఒక సందర్భంలో మాత్రం ఎస్‌హెచ్‌జి నాయకురాలొకరు తమ ఎస్‌హెచ్‌జి ఎవరినుంచి సేవలుపొందాలనే విషయం తగినరీతిలో చర్చించకుండానే సొంత నిర్ణయం తీసుకున్నట్టు గమనించడం జరిగింది. అయితే, ఇది వైదొలగిన బృందానికి సంబంధించిన అంశం. మేము పరిచయంచేసుకుని చర్చిస్తుండగా,చర్చమధ్యలోవచ్చి ఆమె ఈ ప్రస్తావన తెచ్చింది. మేము జీవన్ మ్యాక్స్‌తో కలిసి పనిచేస్తున్నామన్న ఉద్దేశంతోనే ఆమె ఈ ఆరోపణ చేసివుంటారా అనేది రూఢిగా చెప్పలేం. ఇందుకు ఎస్‌హెచ్‌జి నాయకురాలు, “ఐకెపి తక్కువవడ్డీకి అప్పులిస్తున్నదని తెలిసి, నీవు నీ భర్తా ఐకెపినుంచి అప్పుకోసం తహతహలాడినట్టు కాదు” అని జవాబు చెప్పింది. ఎస్‌హెచ్‌జి మూలధనం తమదేనన్న స్వయంయాజమాన్య భావన, దీర్ఘకాలిక ప్రయోజనాలను పొందేవిధంగా దానిని ఎలా వినియోగించుకోవాలో తెలుసుకోవాలన్న ఆసక్తి సభ్యులలో మెండుగా వుంది. “ఎస్‌హెచ్‌జిలో వడ్డీఎంతైనప్పటికి, అది చివరకు మాకే లాభంగా తిరిగివస్తుంది” అనే అవగాహన ఉండటంతో, ఇతరత్రా ఇంకా తక్కువవడ్డీకి అప్పుదొరికినా సభ్యులు అంత తేలికగా దానిని ఎంచుకోబోవడంలేదు.

రెండవ అంచెలో తక్కువ ఖర్చు, ఎక్కువ నాణ్యత, పోటీదారులవల్లవచ్చే మరింత సౌలభ్యానికి ఇచ్చినంతగా, సభ్యయాజమాన్యానికి సభ్యులు అంతగా విలువ ఇవ్వకపోవచ్చు. సభ్యులకు పూర్తి ఓటుహక్కులు వున్నప్పటికీ; ఆ మ్యాక్సుకూడా స్థానిక, సామాజిక ఉద్యమంలో వేళ్ళూనుకునివున్నప్పటికీకూడా ఇది వాస్తవం. బ్యాంకుల్లో కన్నా ఎక్కువ లభిస్తుందని, మ్యాక్స్‌లోకన్నా వెంటనే లభిస్తుందని ఎస్‌హెచ్‌జిలలో పొదుపు చేయటానికి సభ్యులు ఎక్కువ ప్రాధాన్యం యిస్తారు.

## ఆర్థిక అనుసంధానాలలో మ్యాక్సు ప్రాధాన్యత

స్థానికంగా వేళ్ళూనుకొని ఉండటం, స్థానిక సిబ్బందిని కలిగి వున్నదృష్ట్యా, మారుమూల ప్రాంతాలలో వెనుకబడిన వారితోపాటు, ఇతరులకుకూడా మ్యాక్స్‌సేవలు అందుబాటులోకి రావడానికి రెండవ అంచె ఎంతో కీలకం. కొంతమంది ఎస్‌హెచ్‌జి సభ్యులు గుర్తు చేసుకున్నట్టుగా, వాళ్ళకి ఎవ్వరూ అప్పులు ఇవ్వకముందు జీవన్ మ్యాక్స్ వాళ్ళకి అప్పులు ఇస్తూ వుండింది. మ్యాక్సు సేవలు అందిస్తున్న ప్రాంతంలో ఒక బ్యాంకు శాఖ ఉన్నప్పటికీ, బ్యాంకు అనుసంధానంతో అప్పులు ఇవ్వడానికి అవకాశం ఎంతగానో వున్నప్పటికీ, ఎస్‌హెచ్‌జిలకు ఆర్థిక సహాయం అందించడానికి బ్యాంకులు ముందడుగు వేయలేదు. జీవన్‌మ్యాక్స్ ఈ పని చేసింది. ఒకపక్క దేవదాసీ వ్యవస్థనుంచి సామాజిక వనరును సమకూర్చుకోవలసి వున్నప్పటికి; ఆర్థిక నిర్వహణ కోసం, కొత్త ఎస్‌హెచ్‌జిలకోసంకూడా విధానాలను, ప్రక్రియలను రూపొందించటంలో గణనీయంగా దోహదపడ్డది. ఈ

విషయంలో స్థానికంగా వుండటం వలన మ్యాక్సులను ఎక్కువగా నమ్ముతారు. "దగ్గరగా, అందుబాటులో ఉన్న ప్రాంతాలలో అప్పు అందించటానికి అయ్యే ఖర్చు కంటే, మారుమూల ప్రాంతాలలో అప్పు ఇచ్చేందుకు ఒక్కొక్కప్పుడు ఆరురెట్లు, అంతకుమించి ఎక్కువఖర్చయ్యేది. సరిగా బస్సులు లేకపోవటం, సరైన రోడ్లు లేకపోయ్యిందువల్ల మాత్రమే కాదు, మారుమూల ప్రాంతాలలో మొదట్లో ఎస్‌హెచ్‌జిలు అక్కడొకటి, ఇక్కడొకటీగా దూరదూరంగా ఉండటం వలన కూడా అర్థికంగా గిట్టుబాటును పొందలేపోయాము. అయినా , అది మా ఆశయం కాబట్టి మేం దానిని కొనసాగించాం. మేము ఏర్పాటుచేసి, అనుసంధానించిన ఎస్‌హెచ్‌జిలకు ఇప్పుడు ఇతర సేవాసంస్థలు వచ్చి అప్పులు ఇస్తున్నాయి" అని జీవన్ మ్యాక్స్ మేనేజర్ అన్నారు.

ి మళ్ళీమళ్ళీ అప్పులు ఇస్తారన్న నమ్మకమే, సభ్యత్వం కొనసాగటానికి కీలకమని దీనినిబట్టి అర్థమవుతుంది. ఒక స్థానిక వడ్డీవ్యాపారి ఎక్కువవడ్డీ వసూలుచేస్తున్నప్పటికీ, అతను సమయానికి అప్పులు ఇస్తూవుండడంతో మల్లిపల్లి గ్రామంలోని ఒక ఎస్‌హెచ్‌జి తన సేవలను, బ్యాంకు సేవలనుకూడా అతను అందించే సేవలకన్నా తక్కువగా అంచనా కట్టింది. బ్యాంకు అప్పుఇచ్చేది కేవలం ఒకేఒకసారి అనేది వారి అభ్యంతరం. బ్యాంకునుంచి మళ్ళీ అప్పురాలేదని తమ నాయకురాలిపై కోపగించుకున్న సభ్యులు, సమావేశాలకు హాజరవటం మానేశారు. ఎస్‌హెచ్‌జిలపట్ల, ఇతర సేవాసంస్థలపట్ల ఆసక్తి కొనసాగాలంటే, అనుసంధానం కొనసాగడం చాలాముఖ్యం అనేవిషయాన్ని ఇది తెలియచేస్తుంది. మ్యాక్సు నిలకడైన అనుసంధానాన్ని ఇవ్వగలదని అనుకుంటున్నారా అని అడిగినప్పుడు వాళ్ళు ఔనని సమాధానం చెప్పారు; అయితే , వాళ్ళ ఎస్‌హెచ్‌జి నాణ్యతలో (రేటింగ్‌లో) వెనుకబడింది. అది మెరుగయ్యేదాకా, బహుశా వాళ్ళు అప్పుపొందలేకపోవచ్చు.

ఆర్థిక అనుసంధానం (దాని కాలపరిమితి, మొత్తము, ఖర్చు, ప్రక్రియ, అందుబాటు మొదలైనవి) సభ్యుల అవసరాలను తీర్చనప్పుడు ఎస్‌హెచ్‌జిని నిలిపివేయటం జరుగుతున్నది. ఈ మ్యాక్సుకు సంబంధించిన అంశం ఈ విషయాన్నే నిరూపిస్తున్నది. మ్యాక్స్‌నుంచి వైదొలగాలంటే, ఎస్‌హెచ్‌జిలు మ్యాక్స్‌లో తమ నమోదును రద్దుచేసుకోవలసిన అవసరంకాని; వాటాధనం, వార్షికరుసుం చెల్లింపులను నిలిపివేయవలసిన అవసరం కాని లేకపోవడంతో, ఏఏ ఎస్‌హెచ్‌జిలు ఎందుకు మానుకున్నాయన్న నిర్దిష్ట సమాచారం మ్యాక్సువద్ద లేదు. అయితే, మేము కలిసి మాట్లాడినవి కేవలం పదకొండు ఎస్‌హెచ్‌జిలలోనే మ్యాక్సు అప్పులు విడుదల చేయడంలో జాప్యంవల్ల అసంతృప్తిచెందిన మూడుబృందాలు వేరే వనరులను వెతుకుకుంటున్నాయి అనీ, వడ్డీఎక్కువ అంటూ ఒకబృందం, అప్పు ఇవ్వడంలో బాగా ఆలస్యమవుతున్నదని మరి రెండు బృందాలు ఇప్పటికే మ్యాక్సునుంచి వైదొలిగాయని తెలిసింది

పైఅంచెల సిబ్బందిని తరచి అడిగిన మీదట, మ్యాక్సుకు, ఎస్‌హెచ్‌జికి మధ్యన; అలాగే మ్యాక్సుకు, బ్యాంకుకు మధ్యన అనుసంధాన వ్యవస్థలోనే పొంతన సరిగాలేదని మాకు తెలిసింది. ఆర్థిక సంస్థలనుంచి మ్యాక్సుకు ్థ నిధుల విడుదలలో ఏమాత్రం జాప్యం జరిగినా మ్యాక్సు తన ఖాతాదారులను పోగొట్టుకునే చిక్కులో పడుతుంది. మొత్తంమీద పై అంచెలు, ముఖ్యంగా బయటి నిధులపై ఎక్కువగా ఆధారపడుతున్నటువంటివి, ప్రతి స్థాయిలో

డబ్బు అవసరాలకు, కాలపరిమితులతీరుకు, తిరిగిచెల్లింపుల కాలప్రణాళికకు తట్టుకుని నిలవడం కష్టమవుతున్నది. పలు ఆర్థికసంస్థలు రంగంలో ఉండటంతో, (ఏఎస్‌పి-రాష్ట్రస్థాయి శిఖర సంస్థ, సిడ్బి మొదలైనవి) , డబ్బు వ్యవహారాలు తెలిసిన సిబ్బంది తగినంతమంది లేకపోవడంతో; వివిధ రకాల అప్పులు, వివిధ కాలపరిమితులు పైఅంచెలకు సవాలుగా మారాయి.

వేరువేరు సభ్యుల, బృందాలకు సంబంధించిన వివిధ రకాల ఆర్థిక అవసరాలు తీర్చటానికి వివిధ అంచెలతో, నెట్‌వర్క్‌తో జరిగిన మ్యాక్స్ నిర్మాణంతీరు అవకాశాన్ని కల్పించింది. క్రిందిఅంచె సంస్థలు చిన్నచిన్న ఆపద్ధర్మ (ఎమర్జెన్సీ) అప్పులు అందిస్తూ వుంటే; రెండవ అంచెలు, అనుసంధానాలు పెద్ద అప్పులకు డబ్బును సమకూర్చుకునేవి. ఇదొక చిక్కుముడి. తక్కువ అంచెల వ్యవస్థ అయితే, మరింత సమర్థంగా సాగుతూ; పాలన, సమాచారం చేరవేత కేంద్రీకృతమై; సభ్యులలో తాము యజమానులమనే భావన కలుగుతుంది. అయితే, ఇది అనుసంధానాల నిర్వహణకు అంత తగినట్టుగా ఉండకపోవచ్చు. వివిధ స్థాయిలలో రకరకాల అవసరాలు తీర్చే విధానాన్ని సులభతరంచేసే ఏప్రయత్నమైనా, వ్యవస్థనుదెబ్బతీసి, సభ్యులకు నిష్ప్రయోజనంగా మారే అవకాశం ఉంది. జీవన్‌మ్యాక్స్ విషయంలో ఉన్నట్టు, సంబంధాల విషయంలో సభ్యయాజమాన్యం నిర్ణాయకమైనఅంశం కాకపోతే, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రంలో పోటీదారులు త్వరలో ఇట్టే రంగప్రవేశం చేయగలరు.

**నియంత్రణ, పర్యవేక్షణ : చిక్కెక్కడుంది?**

పై అంచెలో సభ్యులు, బృందాలు పొదుపుల రూపేణా సమకూర్చే నిధులతో; ఒక వ్యవస్థలో ద్రవ్య సమతౌల్యతను సాధించటంలో పొదుపులు కీలకపాత్ర వహిస్తాయి. అయితే , మారుమూల ప్రాంతాల్లో మ్యాక్స్ కేంద్ర కార్యాలయం దూరప్రాంత గ్రామాలకు అందుబాటులో లేక, సరైన పర్యవేక్షణ లోపించినప్పుడు ఎస్‌హెచ్‌జిలలో పొదుపులు (కొద్ది మొత్తాల్లో అయినప్పటికీ) పై అంచెలలో ఎంతవరకు భద్రంగా ఉంటాయి? తమవద్ద లేదా బ్యాంకుల్లో డిపాజిట్లను ఉంచటానికి ఎక్కువగా మొగ్గుచూపే ప్రస్తుత ఎస్‌హెచ్‌జిల ధోరణి ప్రకారం అయితేమాత్రం, కాదు.

సభ్య యాజమాన్యం, జవాబుదారీతనం కలిగిన సంస్థల ఏర్పాటులో మ్యాక్సు చట్టం ఒక ముఖ్యమైన ముందడుగు. సమాఖ్యలు రాయితీల నుండి పైకెదిగి, కట్టుబాట్లుగల సహకార సంఘాలుగా మార్పు చెందటానికి మ్యాక్సుచట్టం అవకాశం కల్పించింది. మండల మరియు క్లస్టరు మ్యాక్సువంటి నమోదైన రెండవఅంచె సంస్థలన్నీ జమా ఖర్చుల లెక్కలు నిర్వహించుకుంటూ, సహకార సంఘాల రిజిస్ట్రారుకి వార్షిక నివేదికలు సమర్పిస్తున్నాయి. ఈ లెక్కల నివేదికలు ఆడిట్ చేయబడాలి. ఈ సంస్థల ఏర్పాటుకు తోడ్పడిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గాని, ఆడిటర్లుగానీ ఈ నివేదికలను తయారుచేస్తారు. చాలా సందర్భాలలో నెలవారీగా కనీసపాటి లెక్కల

నివేదికలు తయారుచేసుకొనటం, తరువాత వీటిని సంవత్సరానికి ఒకసారి క్రోడీకరించి, ఆడిట్‌చేయడం మేము గమనించాము. మాకు తెలిసినంతవరకు వీటిని రిజిస్ట్రారుచేత క్రోడీకరించి, ప్రచురించలేదు.

చిన్న, మారుమూల సంస్థల పర్యవేక్షణ ఎక్కువ ఖర్చుతో కూడుకున్నది. ఎస్‌హెచ్‌జి మ్యాక్స్ విషయంలో, ఐకెపి చేసిన నిబంధన, రూపొందించిన ఆడిట్ పద్ధతి, నాణ్యతాపరంగా కానీ, సంఖ్యాపరంగా కానీ మారుమూల ప్రాంతాలలోని వృద్ధితో సరితూగడంలేదు. ఏఎస్‌పి స్వయం-పర్యవేక్షణ అనే ప్రాథమిక నమూనాను అమలు చేయటానికి ప్రయత్నించింది. శిఖర సంస్థ క్లస్టర్ మ్యాక్సుకు పర్యవేక్షణ, మార్గదర్శకత్వం అందిస్తే; క్రింది అంచెలో ఉన్న ఎస్‌హెచ్‌జిలను క్లస్టర్ మ్యాక్స్ రేటింగు (ప్రమాణస్థాయి నిర్ణయం) చేస్తుంది. అయితే , అనేక పరిస్థితుల కారణంగా ఆచరణలో దీనికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

1. క్షేత్రస్థాయిలో సమర్ధవంతమైన పర్యవేక్షణ పద్ధతి లేకపోవటం

2. ఖచ్చితమైన ప్రమాణాలు లేకపోవటం (సంస్థాపరమైన దానికన్నా విధాన పరమైన సమస్య)

3. ఇతరత్రా పోల్చితే సిబ్బంది సామర్థ్యం తక్కువగా వుండడం, ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో తగినట్టు వ్యవహరించడాన్ని , నివేదికల తయారీని ప్రభావితం చేస్తాయి.

4. ఎప్పటికప్పుడు రేటింగ్ జరుగకపోవడం, పుస్తక నిర్వహణ సక్రమంగా లేకపోవడం పర్యవేక్షణను కష్టతరం చేస్తుంది. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ పకడ్బందీగా లేదు.

5. ఏఎస్‌పి అంతర్గత నియంత్రణలు, అపాయ నిర్వహణ (రిస్క్ మానేజ్‌మెంట్) విషయంలో మరింత కృషి జరగవలసి వుంది. శిక్షణ ద్వారా, రేటింగ్ ద్వారా జీవన్ మ్యాక్స్‌కి మరింతగా బదలాయింపు జరగాలి. అయితే శిక్షణ విషయంలో మ్యాక్సు అనుకూలంగా లేదు.

6. అధిక వ్యయంతో కూడిన క్షేత్రస్థాయి పర్యవేక్షణ , క్లస్టరుస్థాయి ఎస్‌హెచ్‌జిసమాఖ్యల సిబ్బందికి శిక్షణ.

కనుక, ఏఎస్‌పి వంటి పలుఅంచెల సంస్థలలో పటిష్టమైన నిర్వహణ, సక్రమ పుస్తక నిర్వహణ లేకుండా స్వయం-పర్యవేక్షణ అనేది కష్టం. మారుమూల ప్రాంతాలలో కార్యక్రమాలు జరుగుతుంటే, సమర్ధత పెంపుకి, నివేదికల తయారీలో అందించే సహాయానికి అయ్యే ఖర్చు తట్టుకోవటం కష్టం. శిఖర సంస్థ, సభ్య సమాఖ్యల ప్రయోజనాలమధ్య నిరంతరం సమతౌల్యం సాధించటం, రాయితీలవంటి సమస్యలుకూడా వున్నాయి. ఇటువంటి పరిస్థితులలో, పటిష్టమైన నిర్వహణా నియంత్రణ లేకపోతే, మళ్ళీ మళ్ళీ ఆర్థిక స్థాయం చేసే సంస్థలుగానైనా, శిఖర సంస్థలు, క్రింది అంచెలపై, అన్ని సమయాల్లో దృఢమైన నియంత్రణ, పర్యవేక్షణ పట్టు కలిగి వుండటం కష్టం. కనుక , మారుమూల ప్రాంతాలలోని సభ్య యాజమాన్య సంస్థల కోసం, ముఖ్యంగా పలు అంచెల సంస్థలకోసం ; ఒక ప్రత్యామ్నాయ నియంత్రణ , పర్యవేక్షణ వ్యవస్థ ఉండటం ఆరోగ్యవంతమైన, జవాబుదారీగల వ్యవస్థ నిర్మాణానికి కీలకం కావచ్చు.

**ముగింపు :**

మ్యాక్సులకు నిర్వహణ ఖర్చు తక్కువగా ఉంటుంది కనుక,మారుమూల ప్రాంతాలలోని ఎస్‌హెచ్‌జిలు తమ సభ్యులకు ఇచ్చే అప్పులకోసం నిధులు సమకూర్చుకోవటానికి మ్యాక్స్ చక్కని అవకాశంకాగలదు. స్వతంత్ర ప్రతిపత్తిగల, స్వయంపాలనా సంస్థలు అంకురించటానికి ఇవి అవకాశాన్ని కల్పిస్తాయి. భారతదేశంలో సహకార వ్యవస్థ వున్న పరిస్థితుల దృష్ట్యా, ఇటువంటి సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వాల విశృంఖల నియంత్రణ దృష్ట్యా ఇది చిన్నపనేమీ కాదు. పరిణతిచెందిన మ్యాక్సులు, వివిధ వర్గాలతోకూడిన సమాజంగల ఆంధ్రప్రదేశ్‌వంటి రాష్ట్రాలలో , పాలనా వ్యవహారాలపై సాంప్రదాయక ఉన్నత వర్గాలు పెత్తనంచేసే ప్రమాదం వుండనేవుంటుంది.

ఈ పరిస్థితులలో ఏఎస్‌పి ప్రత్యేకంగా నిలుస్తుంది. దళిత ఉద్యమమనే గట్టి పునాదిపై అది ఎదుగుతున్నది. ఎస్‌హెచ్‌జి నాయకులతో ఏర్పడిన పాలకవర్గానికి చివరికి, నిర్వాహకులు (మానేజర్లు) కూడా జవాబుదారీగా ఉండేంతటి స్థాయిలో నాయకత్వాన్ని తయారు చేయటానికి అది ఎంతో అంకితభావంతో కృషి చేస్తున్నది. తన సభ్యులకు అండగానిలబడడానికి ఎవరూ ముందుకురాని సమయంలో అది వారికి దన్నుగా నిలబడింది; ఎడతెగనిరీతిలో ఆర్థిక అనుసంధానాలు, సాంకేతిక సహాయం అందిస్తానని మాట ఇచ్చింది. బ్యాంకులు తక్కువ వడ్డీకి ఇస్తామన్నా, ఎస్‌హెచ్‌జీలతో తన అనుసంధాలను నిలబెట్టుకొనడానికి మ్యాక్సుకు ఇది తోడ్పడింది. అయితే, సేవల అందుబాటుస్థాయికి సంబంధించిన విభాగంలో చూసినవిధంగా, సామాజిక మూలస్వరూపం విస్తరిస్తున్నది.ఏఎస్‌పి అందించే సేవలవంటి సేవలను అందించడంతోపాటు, గ్రామీణస్థాయికికూడా విస్తరించిన ఐకేపివంటి క్రొత్త పోటీదారులు రంగప్రవేశం చేశారు. మారుమూల ప్రాంతాలలో వున్న సభ్యులకు ఆర్థిక అనుసంధానాలు కల్పించే వివిధ ప్రత్యామ్నాయాల జాబితాలో ఏఎస్‌పి ఒకటిగా చేరుతుందా? వివిధ అంచెల మధ్య, మండల మ్యాక్సులు మరియు ఎస్‌హెచ్‌జి సభ్యులమధ్య సంబంధాలను నిర్వహించటంలోని సంక్లిష్టత వ్యవస్థలోని సామాజికనిధి ప్రయోజనాలను నిష్ఫలం చేస్తుందా?ఇటు వ్యాపారపరంగా లాభదాయకత నిరూపించుకొనవలసి వుండగా, నిజంగా సభ్య యాజమాన్యంగల సంస్థగా రూపుదిద్దుకొనటానికి ఏఎస్‌పి తన కృషిని కొనసాగించగలదా అనేది చూడవలసి వుంది.

## పరిశీలనాలు(రిఫరెన్సెస్)

బసు, పి (2006) *ఇంప్రూవింగ్ యాక్సెస్ టు ఫైనాన్స్ ఫర్ ఇండియాస్ రూరల్‌పూర్*, వాషింగ్టన్, డిసి : వరల్డ్‌బ్యాంక్

ఇడిఎ రూరల్ సిస్టమ్స్ అండ్ ఏపిమాస్ (2006). సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఇన్ ఇండియా *: ఏ స్టడీ ఆఫ్ ద లైట్స్ అండ్ షేడ్స్*. గుర్గావ్ : ఇడిఎ; హైదరాబాద్ :ఏపిమాస్

మావూరు : ఇండియన్ విలేజ్ పోర్టల్. (2007) ఊట్కూర్ మండల్ పాపులేషన్ డేటా.
http://maavooru.org/place.aspx?PID=8712 నుండి తీసుకొనబడినది.

నాయర్, ఎ (2005) సస్టెయినబిలిటి ఆఫ్ మైక్రోఫైనాన్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఇన్ ఇండియా, వుడ్ ఫెడరేటింగ్ హెల్ప్? *వరల్డ్ బ్యాంక్ పాలసీ రీసర్చ్ వర్కింగ్ పేపర్, 3516*

రాం, ఎన్ (1995) *బియాండ్ అంబేద్కర్ :* ఎస్సెన్ ఆన్ దళిత్స్ ఇన్ ఇండియా. న్యూఢిల్లీ : హర్ ఆనంద్ పబ్లికేషన్స్.

పాలమూర్ ఎన్ఆర్ఐ ఫోరం (2007) *మహబూబ్‌నగర్.* http://www.palamoor.org/palamoor/main.asp నుండి తీసుకొనబడినది.

సాయినాథ్, పి (2006) ఫార్మ్ సూయిసైడ్స్ : లుక్ టు హెల్ప్ లైన్, లాండ్ ఇన్ జైల్, ది హిందూ–మార్చ్ 16.

ష్రీనర్ ఎం (1998). యాస్పెక్ట్స్ ఆఫ్ ఔట్‌రీచ్ : ఎ ఫ్రేమ్ వర్క్ ఫర్ ది డిస్కషన్ ఆఫ్ ది సోషల్ బెనిఫిట్స్ ఆఫ్ మైక్రోఫైనాన్స్. *జర్నల్ ఆఫ్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్.* 14, 1–13.

స్టువర్ట్, జి. & కన్నెగంటి, ఎస్ (2003) ఎంబెడెడ్ కో ఆపరేషన్ : విమెన్స్ థ్రిఫ్ట్ కోఆపరేటివ్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్. *ఫాకల్టీ రీసెర్చ్ వర్కింగ్ పేపర్స్ సిరీస్, హార్వర్డ్ యూనివర్శిటీ.*

## సంక్షిప్త పదాలు (అబ్రీవియేషన్స్)

ఎపిఎంఏసిఎస్ (ఏపిమ్యాక్స్) : ఆంధ్రప్రదేశ్ మ్యూచ్యువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్

ఏపిమాస్ : మహిళా అభివృద్ధి సొసైటీ, ఆంధ్రప్రదేశ్

ఏఎస్‌పి : అంకురం సంగమం పోరం

ఎఫ్‌జిడి : ఫోకస్ గ్రూప్ డిస్కషన్

ఐకెపి : ఇందిరా క్రాంతి పథం

మ్యాక్స్ : మ్యూచ్యువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ

ఎంఇఎస్ : మంత్లీ ఇన్‌కం స్కీం

ఎన్‌జిఓ : నాన్–గవర్నమెంటల్ ఆర్గనైజేషన్

పిఎసిఎస్ (ప్యాక్స్) : ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటి

ఎస్‌ఏపిఏపి : సౌత్ ఏషియా పావర్టీ ఏలీవియేషన్ ప్రోగ్రాం

ఎస్‌సి (ఎస్సీ) : షెడ్యూల్డ్ కాస్ట్

ఎస్‌హెచ్‌జి : సెల్ఫ్–హెల్ప్ గ్రూప్

సిడ్బి : స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎస్‌టి (ఎస్టీ) : షెడ్యూల్డ్ ట్రైబ్

# అనుబంధం ఎ : ఎఎస్‌పికి సలహాలు

మెరుగుగా పనిచేస్తున్న మ్యాక్స్‌లను గుర్తించి, వాటికి తోడ్పాటు, మరింత ఆర్థిక సహాయం అందిస్తూ, తాను సుస్థిరతను సాధించే ప్రక్రియను ఏఎస్‌పి చేపట్టింది. ఊట్కూరు మండల్‌తో సహా వీటిలో అనేకం మారుమూల ప్రాంతాలకు చెందినవి. కాస్త మెరుగ్గా పనిచేస్తున్న ఈ మ్యాక్సులలోకూడా ద్రవ్య నిర్వహణ, సంస్థాగత నిర్వహణ,ఉత్పాదనల రూపకల్పనలో సమస్యలు అనేకం. సామర్థ్యం పెంపుచేసే అవకాశంవున్నా , దానిని అంత ముఖ్యమైన దోహదంగా భావించనవసరం లేదు. కింది అంచెలకు అవసరానికి తగినట్టు ఈ సేవను అందించే ముందు, దాని అవసరం ఎంతుందో,అది ఎంత విలువచేస్తుందో అధ్యయనం చేయాలి. రాయితీలను, అనుసంధానాలను రూపొందించిన తీరు, అంచెలమధ్య సమన్వయాన్ని సాధించడంలో సమర్థంగా లేదు.

ఈ సందర్భంలో మా సలహా :

1) సామర్థ్యం పెంపు అవసరాలపై మ్యాక్స్ సిబ్బందితో కలిసి సమగ్రంగా అంచనావేయాలి. అయితే, మండల మ్యాక్సులు, శిక్షణకు మరింత విలువనిచ్చి, దానిని ఆచరణలో పెట్టే విధంగా, తరువాతి దశలలో ఇచ్చే శిక్షణకు వెల నిర్ణయించాలి. దీనిని అప్పుగాగాని, రుసుముగాగాని వసూలు చేయాలి. శిక్షణను రాయితీనుంచి వేరు చేయటంద్వారా ఎఎస్‌పి శిక్షణను, రాయితీని దేనికి దానిని ప్రత్యేకంగా నిర్వహించటానికి దోహదపడుతుంది.

2. నెలవారీ ఆదాయ పథకం ప్రక్రియను క్రింది స్థాయినుంచి పైవరకు సక్రమంగా నిర్వహించేలా చూడటమే సామర్థ్యం పెంపు కార్యక్రమం కావచ్చు. ఇందువల్ల మండల మ్యాక్సులను నివేదికల తీరు, నివేదికల సంఖ్య, వేరు వేరు నివేదికల మధ్య సంబంధము పూర్తిగా అర్థమవుతుంది.

3. ఉత్పాదనల రూపకల్పనపైన, ద్రవ్య నిర్వహణపైన మరింత శ్రద్ధవహించే విధంగా శిఖర సంస్థతో అనుసంధానాలను తిరిగి రూపొందించాలి.

4. పొదుపుల సమీకరణపై మరింత దృష్టి సారించడం, సేవలు, ఉత్పాదనలు ఏవిధంగా వుండాలని సభ్యులు కోరుకుంటున్నారు అనేది అర్థం చేసుకోవటం చాలా కీలకం. ప్రస్తుతం వున్న అనుసంధాన విధానం కొన్ని రకాల ఉత్పాదనలు , సేవలు మాత్రమే ఇవ్వటానికి కింది అంచెలను పరిమితం చేస్తున్నట్టు కనిపిస్తుంది. ఇంతేకాకుండా, ఉత్పాదనలు ఏవిధంగా ఉండాలని కోరుకుంటున్నారు అనే విషయంపై కనీసం మారుమూల ప్రాంతాల సభ్యులనుంచి అయినా ముఖాముఖి అభిప్రాయాలను సేకరించినట్టు కనిపించదు.

5. పాలనా వ్యవహారాలలో ఏవిధంగా పాల్గొనాలి అనే విషయమై సభ్యులకు, ముఖ్యంగా మండలస్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని ఉద్యమంలాగా చేపట్టటం వారు మరింత నాణ్యతతో నిర్ణయాలు చేసే ప్రక్రియలో పాల్గొనటానికి దోహదంచేస్తుంది.

## ఎస్‌హెచ్‌జి సమాఖ్యలకు సలహాలు

నెట్‌వర్క్‌గా ఏర్పడిన సభ్య యాజమాన్య సంస్థల వలన మారుమూల ప్రాంతాలలో సేవల అందుబాటును సంఖ్యాపరంగా, నాణ్యతపరంగా మరింతపెంచే అవకాశం వుంది. మారుమూల ప్రాంతాలలో మార్కెట్లను సిద్ధంచేసుకోవడంలో ప్రాథమికంగా అయ్యే ఖర్చును, ఎదురయ్యే ఇబ్బందులను ఇవి భరించగలుగుతాయి; నిర్వహణా వ్యయం ఇక్కడ తక్కువగా ఉంటుంది కనుక అవి వీటికి భారం కాబోదు.

భారతదేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతంలో, చాలా మారుమూల ప్రాంతంలోకూడా పోటీ వుంటుంది. సభ్య యాజమాన్య సంస్థలు పోటీని ఎదుర్కోవటానికి తగినట్టుగా చైతన్యవంతంగా అవసరానికి తగినట్టు మార్పు చెందాల్సిన అవసరం వుంది. సభ్య యాజమాన్య సంస్థలు ఇప్పటికే అతి కొద్దిపాటి లాభం మీద నడుస్తాయి కాబట్టి; నమ్మకం, ధర నిర్ణయించడం, సకాలంలో పూర్తి చేయటం వీటికి ఎదురయ్యే పెను సవాళ్ళు.

బహుఅంచెల సంస్థలు తమ డబ్బు అవసరాలకు పూర్తిగా వాణిజ్యవనరులపైన ఆధారపడివున్నందువల్ల , ఈ కారణంగా అన్ని కార్యక్రమాలలో లోటు ఏర్పడే పరిస్థితి వున్నందువల్ల ఈ సంస్థలకు కొన్ని పరిమితులు ఉంటాయి. ప్రతి అంచెకి వాణిజ్యఅప్పు బాధ్యత గరిష్టస్థాయి ఏమిటి అని ఈ పరిశ్రమ ఆలోచించటం అవసరం. అయితే ఎస్‌హెచ్‌జి అంతర్గత నిధులను అతిగా తీసుకుని ఉద్రిక్తవాతావరణం ఏర్పడనీయకూడదు.

కిందిస్థాయి అంచెలకు పొదుపులు చాలా ఆందోళన కలిగించే అంశం. సంస్థలో డబ్బు అవసరాలను సమతూకంలోవుంచే వనరుగా పొదుపుల కీలకపాత్ర గురించి వ్యవస్థలో అంతగా స్పష్టత లేదు. పొదుపుల విస్తృత పాత్రను దృష్టిలో ఉంచుకుని, సంస్థాగత విధానాలు రూపొందిస్తే; వ్యవస్థకు బలంచేకూరుతుంది, సభ్యుల అవసరాలకు తోడ్పాటు లభిస్తుంది.

సమర్ధవంతమైన స్వయంపర్యవేక్షణవల్ల పరిశ్రమ ఆరోగ్యంగా, సమతూకంగా వృద్ధి చెందుతుంది కనుక దీనిని ఆచరణలోకి తేవడం అత్యవసరం.

ముందు భాగంలో చెప్పినట్టు , నిర్వహణపరంగా అంత సంఘటితంగా లేనందున ఈ బహుఅంచెల సంస్థలలో స్వయం పర్యవేక్షణ కష్టమవుతుంది. యాజమాన్యపరంగా, పరిపాలనా పరంగా ప్రతి అంచ స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉండటం వలన, తమ తమ ఆశయాలు వేరువేరు అని అనుకోవటానికి అవకాశం ఉంది కనుక, పర్యవేక్షణ నాణ్యతపై ప్రభావం పడుతుంది. ఈ రంగంలో గ్రాంటు నిధులు లభ్యమవుతున్నందువల్ల , సూక్ష్మ ఆర్థిక సేవల చట్టం వస్తున్నందున; రిజిస్ట్రారు కార్యాలయము ఆడిట్ చేయబడిన లెక్కలను, మ్యాక్సుల పనితీరును గురించి క్రోడీకరించిన సమాచారాన్ని ఈ రంగానికి అందేలా చేయటంద్వారా, పారదర్శకమైన నివేదికలు తయారుచేయడంలో సభ్యుల సామర్థ్యం మెరుగుపడేలా గణనీయపా త్ర వహించే అవకాశం వుంది. ఎపిఎస్‌పి, బహు అంచెల సంస్థల స్థాయిలో, క్షేత్ర పర్యవేక్షణ, ఒక స్థిరమైన ప్రమాణీకరణ పద్ధతిని అభివృద్ధి చేయటానికి రాయితీల అదనపు వినియోగం దోహదపడుతుంది. ఎపిమాస్‌వంటి సంస్థలు ఇప్పటికే ఇటువంటి పద్ధతిని రూపొందించినా , దానిని సక్రమంగా వినియోగించుకోవడం లేదు; ఇంతేకాదు దానిని వినియోగించాలని తగిన వత్తిడి తీసుకురానిదే , ఇకపైకూడా అది వినియోగంలోకి రాదు.

# అనుబంధం బి : విధానం

**అధ్యయన ఉద్దేశం:**

వివిధ రకాల సభ్య యాజమాన్యము కలిగిన సంస్థలు, వేరువేరు సందర్భాలలో గ్రామీణ మారుమూల ప్రాంతాలలో, చెప్పుకోదగిన స్థాయిలో విస్తరణ ఏవిధంగా సాధించారు అని తెలియచేయటం. సభ్య యాజమాన్యం నిర్వచనం

1. సంస్థ ఖాతాదారులు ఆ సంస్థ యజమానులు, వినియోగదారులు కూడా

2. సభ్యుల వాటాధనంతో(ఈక్విటి) యాజమాన్యము, నిర్ణయాధికారము ముడిపడివుంది (వాటాలు, పొదుపులు; ఆవృత/అంతర్గత వాటాధనం) 3.నిధులలో సభ్యుల వాటాధనం (ఈక్విటి) కీలకమైనది.

4. సభ్యయాజమాన్యం ఆధారంగా చట్టపరమైన హోదా (అంటే సంఘటిత వ్యవస్థ)

సభ్యుల వాటాధనానికి, నిర్ణయ ప్రక్రియకు సంబంధించిన వివిధ రకాలను వివిధ నమూనాలకు వర్తించేవిధంగా నిర్వచించవలసి వుంటుంది. చట్టపరమైన హోదాకూడా సందర్భానికి సందర్భానికి మారుతూ వుంటుంది.

**వెనుకబాటుకు నిర్వచనం :**

తన స్వస్థలంలో సేవలు పొందనిది. ఇందుకు పలు కారణాలు ఉండవచ్చు :

1. సేవలను లేదా ఉత్పాదనలను అందించేవారినుంచి భౌగోళికంగా దూరంగా ఉండటం

2. జనాభా సాంద్రత

3. అందుబాటుకు సంబంధించిన సాంఘిక – సాంస్కృతిక అంశాలు ; ఆసియాలోని తక్కువ కులాలు, లాటిన్ అమెరికాలో ఆదిమజాతుల వలె లైంగిక పరమైన, అల్ప సంఖ్యాక వర్గ పరంగా

**అధ్యయన పద్ధతి :**

ఫ్రీనర్ (1998) పేర్కొన్న ఆరు అంశాలను ఉపయోగించి సభ్య యాజమాన్య సంస్థలు వెనుకబడిన ప్రాంతాలకు సేవల విస్తరణలో లోతు, వెడల్పు, అవకాశము,పొడవు, విలువ, ఖర్చు ఏమిటి అనే విషయాల నిర్ధారణకోసం కొన్ని ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవడంలో సహాయపడటమే ఈ అధ్యయన ఉద్దేశం. వెనుకబడిన ప్రాంతాలకు సేవలను విస్తరించడంలోని సాధకబాధకాలను, ఆప్రాంతాలసభ్యులు, సభ్యబృందాలు సేవలను ఎంతగా కోరుకుంటున్నది ప్రతినమూనాకుచెందిన సభ్య యాజమాన్య సంస్థ లోతుగా విశ్లేషిస్తుంది. మూడు కీలకమైన చోదకాంశాలు(డ్రైవర్స్) వెనుకబడిన ప్రాంతాలకు విస్తరణపై ఏవిధమైన ప్రభావం చూపుతాయి అనే విషయంపై రెండవస్థాయి విశ్లేషణ దృష్టిసారిస్తుంది. ఆ మూడు అంశాలు :

1. సంఘటిత వ్యవస్థ (నెట్‌వర్కింగ్), అనుసంధానాలు

2. పాలన, యాజమాన్యము

3. నియంత్రణ , పర్యవేక్షణ

అట్టడుగుఅంచె సంఘం, గ్రామ సమాఖ్య (శాకో) లేదా వాటి సభ్యులను దృష్టిలోవుంచుకుని విశ్లేషణ సాగుతుంది. నమూనాగా ఎంపిక చేసిన ప్రాంతంలో, బాగావెనుకబడివున్న సభ్య యాజమాన్య సంస్థలలో 20% సంస్థలను ఈ అధ్యయనాంశాలుగా ఎంచుకోవడం జరిగింది. ఎంపిక చేసే ప్రాంతమనేది రెండవఅంచె సంస్థలను లేదా, రాజకీయ సరిహద్దులను లేదా, నియంత్రిత ప్రాంతాలనుబట్టి ఒక జిల్లాగాని, జిల్లాలోని ఉప ప్రాంతం(సబ్ రీజియన్) కాని, సభ్య యాజమాన్య సంస్థల సముదాయం (క్లస్టర్) కాని కావచ్చు.

సభ్య యాజమాన్య సంస్థ పరిమాణాన్ని, నమూనానుబట్టి కొన్ని స్వయం సహాయక సంఘాలనుంచి ఒక గ్రామసమాఖ్య వరకు విశ్లేషణకోసం ఎంచుకోవడం జరుగుతుంది.

**అధ్యయనాంశం- ఎంపిక ప్రమాణాలు :**

1. కుటుంబాల విషయంలో వెనుకబాటును కిందివాటిలో ఒకటి లేదా అంతకుమించిన అంశాల ఆధారంగా నిర్ణయించడం జరుగుతుంది.

- సేవా కేంద్రాలు ఉన్న స్థలం ( ప్రతి కేంద్రంలో వేరువేరు సేవలు పొందుతుంటే, వికేంద్రీకృత, కేంద్రీకృత స్థాయిలు)
- సేవా కేంద్రానికి -స్థానిక కార్యాలయానికి, సేవా కేంద్రానికి- సమీపరోడ్డుకు మధ్యవున్న దూరం (రోడ్డు ఎలాంటిది, రవాణా సౌకర్యమేమిటి)
- సేవలు ఏమేరకు అందుతున్నాయి (సందర్భాన్ని బట్టి మారుతుంది; కాని స్థూలంగా చెప్పాలంటే జనసాంద్రత, ప్రాథమిక వనరులు, పేదరిక స్థాయి, సామాజిక వేర్పాటుకు సంబంధించిన ఇతర సూచికలు)

2. సభ్య యాజమాన్యము (వెలుపలి యాజమాన్యం కాదు, నిర్ణయాలు చేయటంలో సభ్యులు పాల్గొంటారు)
3. సందర్భాన్నిబట్టి సేవలు బాగా విస్తరించిన పరిధి
4. మా అధ్యయనానికి సంబంధించిన కీలకమైన ప్రశ్నలలో ఒకటి లేదా అంతకుమించిన సమాచారం అందించేవి (పాలన, సభ్యులు పాల్గొనుట , బాహ్యవనరులు, నియంత్రణ , పర్యవేక్షణ , సభ్యయాజమాన్య సంస్థ ఏ రకానికి చెందింది)
5. ఇతర సందర్భాలకు ఉపయోగపడనంతటి ప్రత్యేకత , విలక్షణత లేనివి.
6. కొంతవరకు ఆర్థిక స్వయం సామర్థ్యం కలిగినవి
7. సభ్య యాజమాన్య సంస్థ పారదర్శకత కలిగి ఉంటుంది, సమాచారం సిద్ధంగా వుంటుంది లేదా సులువుగానే లభ్యమవుతుంది, సమాచార సేకరణలో సిబ్బంది సహకరించడానికి ఇష్టపడతారు.

ష్రీనర్ ఎమ్ (1998) యాస్పెక్ట్స్ ఆఫ్ ఔట్‌రీచ్ : ఎ-ఫ్రేమ్ వర్క్ ఫర్ ది డిస్కషన్ ఆఫ్ ది సోషల్ బెనిఫిట్స్ ఆఫ్ మైక్రోఫైనాన్స్. జర్నల్ ఆఫ్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్, 14, 1-13.

# అనుబంధం సి :అధ్యయనానికి సంబంధించిన మ్యాక్స్ కీలక ఆర్ధిక సూచికలు

| **(2006)** | 1 మ్యాక్స్<br>69 బృందాలు |
|---|---|
| **నిర్వహణ స్థాయి (డెప్త్)** | |
| సగటు పొదుపు నిల్వలు (తలసరి స్థూల జాతీయ ఆదాయంలో% గా) | 5.72% |
| సగటు అప్పు నిల్వలు (తలసరి స్థూల జాతీయ ఆదాయంలో% గా) | 21.6% |
| జనసాంద్రత (ఒక చదరపు కిలోమీటరులోని జనసంఖ్య) | 190 |
| సేవాపరిధిలో సేవలు అందించేవారి సంఖ్య | 7 |
| ఖాతాదారులలో మహిళలు% | 100% |
| **సంస్థ నాణ్యత (లెంగ్త్)** | |
| నిర్వహణాపరమైన స్వావలంబన | 113% |
| ఆర్ధికపరమైన స్వావలంబన | 95% |
| నష్టభయం గల అప్పు 30 రోజులకు మించి | సమాచారం లేదు |
| తిరిగి చెల్లింపు | 96% |
| మొత్తం నిర్వహణా ఖర్చులు / సగటు మొత్తం ఆస్తులు | 7.9% |
| సిబ్బంది సగటు జీతము / తలసరి స్థూల జాతీయ ఆదాయం | 88% |
| **ఖాతాదారుల నాణ్యత (బ్రెత్)** | |
| క్రియాశీలక (యాక్టివ్) అప్పుదారుల సంఖ్య | 148 |
| క్రియాశీలక (యాక్టివ్) పొదుపుదారుల సంఖ్య | 59 |
| **వడ్డీ (కాస్ట్)** | |
| వర్తించే వడ్డీరేటు | 135% |
| **సత్తా (వర్త్)** | |
| సంస్థవద్ద మిగిలే ఆదాయశాతం (రిటెన్షన్ రేట్) | 95% |
| **ఇతరములు** | |
| మొత్తం ఆస్తులలో అభివృద్ధి | 52% |
| నికర అప్పులు / మొత్తం ఆస్తులు | 72% |

**గమనిక :** ఎల్‌పిడిల విషయంలో మినహా, స్వయంగా తెలియజేసిన సమాచారం

1. ఒక సంఘమంటే 21మంది సభ్యులుగా పరిగణించడం జరిగింది.
2. స్వచ్ఛంద పొదుపులు మాత్రమే
3. నిబంధనలమేరకు ఏర్పాటైనవి లేదా పాక్షికంగా నిబంధనలను అనుసరిస్తున్నవి
4. సగటు అప్పు పరిమాణము ఆధారముగా లెక్కించినది.